మేడారం జాతరకు ప్రత్యేకాధికారి

- కలెక్టర్ మురళి బదిలీతో ప్రభుత్వం యోచన
- జాతర అనుభవమున్న అధికారుల వైపు మొగ్గు
- పరిశీలనలో వాకటి కరుణ, మహేష్‌దత్ ఎక్కా, జి.కిషన్ పేర్లు
- కలెక్టర్‌గా పదోన్నతి దక్కితే జేసీ అమయ్‌కే చాన్స్..
- వారంలో ఉత్తర్వులు వెలువడే అవకాశం
- రాజకీయ ఒత్తిళ్లకు దూరంగా నిర్ణయాలు



వివరాలు : 10లో..

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 మహబూబాబాద్
గురువారం 4, జనవరి 2018

వడివడిగా అడుగులు

- స్వచ్ఛ మహబూబాబాద్ - 2018 లక్ష్యంగా కార్యాచరణ
- పట్టణంలో జోన్‌ల ఏర్పాటు
- రెండు పూటలా చెత్త సేకరణ
- వాట్సాప్‌తో అంతా అప్రమత్తత
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
- 8న పరిశీలనకు రానున్న కేంద్ర బృందం

9



మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయం

స్వచ్ఛ మహబూబాబాద్ లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. 2018లో మానుకోటను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. అందులో భాగంగానే పట్టణంలోని పాత, కొత్త బజార్లలోని ప్రధాన వీధులను రెండు కమర్షియల్ జోన్‌లుగా విభజించారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా చెత్త సేకరణ చేసేలా చర్యలు చేపట్టారు. వాట్సాప్ ద్వారా సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు చేపడుతూ ముందుకు సాగాలని నిర్ణయించారు. ఇందులో ప్రజలను సైతం భాగస్వాములను చేసేలా ప్రణాళికలు రూపొందించారు. పట్టణానికి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు సమన్వయంతో ముందడుగు వేస్తున్నారు.

- మహబూబాబాద్ టౌన్



మహబూబాబాద్ రైల్వేస్టేషన్



మహబూబాబాద్ మునిసిపల్ పరిధిలో చెత్తను తీసుకువెళ్తున్న పారిశుధ్య సిబ్బంది

వివరాలు : 9లో..

తగ్గిన ధర

వేరుశనగ రైతుల ఆందోళన

- సాయంత్రం వరకు నిలిచిన కాంటాలు
- ఈ-నామ్ విధానంలో పారదర్శకత లేదంటూ ఆరోపణ

కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ధరలపై మార్కెట్ సిబ్బందిని ప్రశ్నిస్తున్న వేరుశనగ రైతులు



మానుకోటలో విధులు మరువలేనివి

20

- అధికారుల సహకారంతో అర్హులకు ఫలాలు
- వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ ప్రీతీమీనా



పింఛన్ పాట్లు

నెలనెలా సక్రమంగా అందక అగచాట్లు



- చెల్లింపులు లేక లబ్ధిదారుల ఎదురుచూపులు
- పోస్టాఫీస్ చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, వికలాంగులు

16

వివరాలు : 3లో..

సస్పెండైనా.. విధులకు హాజరు

- డీఆర్‌డీవో పీడీ ఆదేశాలు బేఖాతర్
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న అధికారులు
- అవినీతి సిబ్బందిపై ప్రత్యేకాధికారి ఆగ్రహం

మండల పరిధిలో నిర్వహించిన ఈజీఎస్ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడి సస్పెండైన ఏడుగురు సిబ్బంది దర్జాగా విధులకు హాజరవుతున్న సంఘటన కలకలం సృష్టిస్తోంది. సాక్షాత్తు జిల్లా అధికారే వీరిని సస్పెండ్ చేసినా పట్టించుకునేవారు లేకపోవడం గమనార్హం. - తొర్రూరు



సమావేశానికి హాజరైన సస్పెండైన ఈజీఎస్ సిబ్బంది బయటికి వెళ్తున్న దృశ్యం (రౌండప్‌లో)



యూనిట్‌కు 40 గొర్రెలిస్తే ప్రయోజనం

గొర్రెల యూనిట్‌కు 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఇవ్వడంతో లబ్ధిదారులకు అంతగా ప్రయోజనం చేకూరడంలేదు. పాలేర్లుగా పనిచేసే వారికంటే 20 గొర్రెలను పెంచడంవల్ల తక్కువ ఆదాయం వస్తోంది. రెండు యూనిట్లను ఒక యూనిట్‌గా చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తే పాలేర్లుగా పనిచేసే వారికీ లాభదాయకంగా ఉంటుంది.

- ఎలగలబోయిన వెంకన్న, గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు, కేసముద్రం



తడిసి మోపెడవుతున్న వ్యయాలు..

గతంలో ఏడాదికి రూ.లక్ష జీతంతో పాలేరుగా పనిచేశాను. ప్రభుత్వమిచ్చిన 20 గొర్రెలను సాకేందుకు పాలేరు పని మానేశాను. గొర్రెలకు రోగాలు అధికంగా వస్తున్నాయి. మందుల కోసం వేల రూపాయలు ఖర్చవుతున్నాయి. వీటికి సంతానంగా కలిగే గొర్రెలను విక్రయిస్తే రూ.లక్ష కూడా వచ్చే పరిస్థితి లేదు.

- గంద్రకోటి యాకయ్య, లబ్ధిదారుడు, కేసముద్రం



మంద పెరిగె.. ధర తరిగె..

- 15 శాతం పెరిగిన గొర్రెల సంతతి
- కూలీ పనిచేయలేని వారికి వరంగా మారిన పథకం
- సగానికి సగం పడిపోయిన గొర్రె ధర
- భారంగా మారిన పెంపకం
- రాయితీ గొర్రెల పథకంలో భిన్న ఫలితాలు



రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి అమలుచేస్తున్న రాయితీ గొర్రెల పంపిణీ పథకం కొంత మోదాన్ని.. ఇంకొంత ఖేదాన్ని మిగుల్చుతోంది. ఇప్పటికే లబ్ధిదారులకు పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెల సంతానోత్పత్తి ప్రారంభమవడంతో మందలు 15 శాతం మేర వృద్ధిచెందాయి. సరఫరా పెరిగితే డిమాండ్ తగ్గుతుందనే ఆర్థికశాస్త్ర సూత్రం ప్రకారం గొర్రెల సంఖ్య పెరగడంతో, వాటి ధరలు అమాంతం పడిపోయిన వైనంపై ఓ పరిశీలన.

గొర్రెల ధరలు

రూ.5000 పైగా
- 2017 జనవరి నాటికి

రూ.3000 సుమారు
- 2018 జనవరి లో..

❑ కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా)

జనవరి 2017 నాటికి గొర్రె ధర రూ.5వేలు ఉండగా, ప్రస్తుతమది రూ.2వేల నుంచి రూ.3వేలకు తగ్గింది. దీనికి కారణం గొర్రెల పంపిణీ పథకంతో జీవాల సంఖ్య పెరగడమేనని తెలుస్తోంది. ఇదిలా ఉండగా గొర్రెల పెంపకం అలవాటులేని కొంతమంది గొల్ల, కురుమలకు మాత్రం వాటిని పోషించడం ఎన్నో వ్యయప్రయాసాలకు గురిచేస్తోంది. కొందరు రాయితీ గొర్రెలను సాకలేక తమకు వచ్చిన యూనిట్లను ఇతర పెంపకందారులకు అప్పగించి.. నెలకు రూ.3వేల దాకా నిర్వహణ ఖర్చులకు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

మహిళలు, వృద్ధులకు వరం...

గతంలో ఎలాంటి గొర్రెల యూనిట్ లేకుండా కేవలం వ్యవసాయ కూలీ పనిచేసుకుని జీవించే గొల్ల, కురుమ కులస్తుల్లోని కూలీలకు ఈ పథకం వరంగా మారింది. వయస్సు మీదపడి కూలీ పని చేసేందుకు ఓపిక లేని పలువురు మహిళలు, వృద్ధాప్యంలో ఉన్న లబ్దిదారులు తమకు ప్రభుత్వం అందించిన గొర్రె పిల్లలను చక్కగా పోషించుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో తొలిదశలో పంపిణీ చేసిన గొర్రెల యూనిట్‌లో 15 పిల్లల వరకు జన్మించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏడాది క్రితం వరకు కూలీ పని చేసుకుని జీవించే వారు ప్రస్తుతం ఒక గొర్రెల మందకు యజమానులుగా మారారు. మూడేళ్లపాటు మందను సాకితే వాటి సంఖ్య మూడొంతులు మారి మరింత లాభదాయకంగా ఉంటుందని పలువురు అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే పాలేర్లుగా సంవత్సరకాలం జీతంతో పనిచేసే సామర్థ్యం ఉన్న కొంతమంది లబ్దిదారులకు మాత్రం గొర్రెల పెంపకంతో నష్టం వాటిల్లుతోంది. గొర్రెలకు రోగాలు వస్తుండడంతో పెట్టుబడి ఎక్కువ కావడం ధరలు తగ్గడంతో పాలేర్లుగా వచ్చే ఆదాయంకంటే తక్కువగా ఆర్థిక ప్రయోజనం ఉంటోంది.



విలేజి కేసముద్రంలో రాయితీ యూనిట్‌లో జన్మించిన గొర్రె పిల్లలతో లబ్ధిదారురాలు

కొందరికి భారంగా..

కొందరు లబ్ధిదారులకు గొర్రెల పోషణభారంగా మారింది. అనంతరం జిల్లా నుంచి వచ్చిన గొర్రెలు ఇక్కడి వాతావరణానికి సర్దుబాటుకాలేక రోగాలతో మృత్యువాత పడుతున్నాయి. దీనికి తోడు సీజనల్‌గా వచ్చే వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ వ్యాధుల నివారణ కోసం ఒక్కో మందకు రూ.2వేల నుంచి రూ.4వేల వరకు మందులను ఖర్చు చేయాల్సివస్తోంది. ప్రభుత్వం సంచార పశువైద్యశాలలు ఏర్పాటు చేసినప్పటికీ లక్షల సంఖ్యలో ఉన్న గొర్రెలకు వైద్యం అందించలేకపోతున్నారు. మరోవైపు రవాణాలో, పంపిణీ అనంతరం మృతి చెందిన గొర్రెలకు బీమా కంపెనీద్వారా మళ్లీ గొర్రెలు ఇస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ అవి లబ్ధిదారులకు చేరలేదు.

గొర్రెల పంపిణీ పథకం అంకెల్లో..

20	ఒక్కో లబ్ధిదారుడికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు పంపిణీ
రూ.1.25 లక్షలు	ఒక్కో యూనిట్ విలువ
రూ. 93750	ప్రభుత్వ రాయితీ(యూనిట్ విలువలో 75 శాతం)
రూ. 31250	వినియోగదారుడి వాటా(యూనిట్‌లో 25 శాతం)
11886	మహబూబాబాద్ జిల్లాలో 2018 మార్చి నాటికి గొర్రెల యూనిట్ల పంపిణీ లక్ష్యం
5460	మానుకోట జిల్లాలో ఇప్పటిదాకా పంపిణీ చేసిన యూనిట్లు
16632	పంపిణీ యూనిట్లలో పుట్టిన గొర్రెపిల్లల సంఖ్య

సస్పెండైనా విధులకు హాజరు

డీఆర్డీవో ఆదేశాలు బేఖాతర్ ● ప్రేక్షకపాత్ర వహిస్తున్న అధికారులు ● అవినీతి సిబ్బందిపై ప్రత్యేకాధికారి ఆగ్రహం

తొర్రూరు, జనవరి 3: మండల పరిధిలో నిర్వహించిన ఈజీఎస్ పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి సస్పెండైన ఏడుగురు సిబ్బంది దర్జాగా విధులకు హాజరవుతున్న సంఘటన కలకలం సృష్టిస్తోంది. సాక్షాత్తు జిల్లా అధికారే వీరిని సస్పెండ్ చేసినా పట్టించుకునేవారు లేకపోవడం గమనార్హం. డిసెంబర్‌లో పదోవిడత సామాజిక తనిఖీ నివేదిక సభలో ఈజీఎస్‌లో పని చేస్తున్న ఏడుగురు సిబ్బంది అక్రమాలు బహిర్గతమయ్యాయి. దీంతో వారిని విధుల నుంచి తొలగిస్తూ డిసెంబర్ 13న డీఆర్డీవో వైవీ గణేష్ ఉత్తర్వులు జారీ చేశారు. హరిపిరాల ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌ను పూర్తిగా విధులనుంచి తొలగించడంతోపాటు మండలంలో పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ జి.కోటేశ్వర్‌రావు, ఫత్తేపురం ఎఫ్ఏ పి.యాకమ్మ, చెర్లపాలెం ఎఫ్ఏ డి.కృష్ణంరాజు, చిట్యాల ఎఫ్ఏ ఇ.వెంకటనారాయణ, నాంచారి మడూరు ఎఫ్ఏ ఎస్.పరుశరాములు, తొర్రూరు ఎఫ్ఏ డి.నరేశ్‌లను తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.


సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి గౌస్ హైదర్

యథేచ్ఛగా విధులకు హాజరు...

అవినీతికి పాల్పడిన ఏడుగురు సిబ్బందిని తొలగిస్తూ జిల్లా అధికారి జారీ చేసిన ఉత్తర్వులను కిందిస్థాయి అధికారులు అటకెక్కించారు. సస్పెండైన సిబ్బంది వెంటనే తమ సిమ్‌కార్డులు, ఫోన్లు, ఇతర రికార్డులను పై అధికారులకు అప్పగించాల్సి ఉంది. కానీ 20 రోజులు గడుస్తున్నా అవేమీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అసలు విధుల నుంచి తొలగించిన విషయాన్నే మరిపిస్తూ యథావిధిగా సమీక్ష సమావేశాలకు హాజరవుతున్నారు. కాగా వీరికి ఈజీఎస్‌లోని ఒక అధికారి అండదండలు ఉన్నట్లు తెలియవచ్చింది. ఆయన ప్రోత్సాహంతోనే దర్జాగా సమావేశాలకు హాజరవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండల పరిధిలోని ఈజీఎస్ పనుల నిర్వహణలో అవినీతి ఆరోపణలు అనేకం ఉన్నాయని సమగ్ర విచారణ కొనసాగిస్తే మరికొంత మంది అవినీతి వెల్లడయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

సమావేశంలో వెలుగుచూసిన వైనం..

బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి గౌస్ హైదర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో ఫీల్డ్‌అసిస్టెంట్లను తొలగించిన స్థానంలో సీనియర్ మేట్లను ఎందుకు నియమించలేదంటూ ఆయన ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగు చూసింది.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ విధులకు దూరంగా ఉండాల్సిన సిబ్బంది సమావేశానికి రావడంపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తక్షణం సమావేశం గది నుంచి బయటికి వెళ్లాలని సూచించారు. ఏపీవో పని తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వహించొద్దు

గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఈజీఎస్, పంచాయతీరాజ్ సిబ్బంది అలసత్వం వహించొద్దని గౌస్ హైదర్ సూచించారు. సమన్వయంతో పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ రంగాచారి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'పెన్షన్ గోల్‌మాల్'పై విచారణ

ఇతర మండలాల అధికారులతో విచారణకు ఉన్నతాధికారుల నిర్ణయం

గూడూరు, జనవరి 3: మండలంలోని సీతానగారం గ్రామంలో పింఛన్లు లబ్ధిదారులకు అందజేయకుండా స్వాహా చేసిన ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైనట్లు సమాచారం. కేవలం సీతానగరం గ్రామంలో 50 మందికి పైగా పింఛన్లు కాజేసినట్లు, ఈ వ్యవహారంలో గత కార్యదర్శి వెంకటేశ్వర్లు, బీపీఎం మాజిద్‌ల పాత్ర ఉన్నట్లు సర్పంచ్ మాలీహంజ్యా ఆరోపించిన నేపథ్యంలో ఇతర గ్రామాల్లో కూడా అక్రమాలు చోటు చేసుకోవచ్చుననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని 21 గ్రామాల్లో పింఛన్లపై విచారణ జరిపించాలనే ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. స్థానిక అధికారులతో విచారణ జరిపితే పరిచయాలు, ప్రలోభాలు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఇతర మండలాల అధికారులతో విచారణ జరిపించాలనే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా సీతానాగారంలో చోటు చేసుకున్న పెన్షన్ స్వాహాపై గురువారం బీపీఎంను ఎంపీడీవో సురేందర్ నాయక్ విచారణకు పిలిచినట్లు తెలిసింది. విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు, రిటైరైన కార్యదర్శి కూడా అక్రమాలకు పాల్పడినట్లు తేలితే రికవరీ చేయడం లేకపోతే పింఛన్‌వేసే అవకాశం ఉన్నట్లు అధికార యంత్రాంగం భావిస్తుంది. ఈ పరిస్థితుల్లో విచారణ జరిపితే చాలా గ్రామాల్లో అవినీతి, అక్రమాలు బయటపడే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

గార్ల, జనవరి 3: ప్రమాదవశాత్తు జరిగిన రైలు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం గార్ల రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. ఎగువలైన్‌లో వెళ్తున్న గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో గార్ల రైల్వేస్టేషన్ ఔటర్‌లో నిలిచింది. అదే రైల్లో ప్రయాణిస్తున్న పోట్ల కోటేశ్వరావు రైలుదిగి ఫోనులో మాట్లాడుతూ డౌన్ లైన్ ట్రాక్ వెంబడి నిలబడ్డాడు. వెనుక వస్తున్న రైలును గమనించకపోవడంతో కోటేశ్వరావు చేతికి తగిలి కిందపడిపోయాడు. దీంతో చేతులకు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి తరలించారు. పోట్ల కోటేశ్వరావు ఖమ్మం సారథినగర్‌కు చెందినవారు కాగా రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి మందలింపుతో ఇంటి నుంచి పారిపోయిన బాలిక

చైల్డ్‌లైన్ 1098కు అప్పగించిన రైల్వే పోలీసులు

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: తల్లి మందలించిందని మనస్తాపానికి గురైన ఓ బాలిక పాఠశాలకు వెళ్తానని పారిపోయి వచ్చింది. బాలికను ప్రయాణికుడి సాయంతో స్థానిక రైల్వే పోలీసులు గుర్తించి చైల్డ్‌లైన్ 1098కు అప్పగించారు. చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా ఆలేరుకు చెందిన బీరవెల్లి సీతారెడ్డి(లేటు)-అనూరాధ దంపతుల కుమార్తె 13 ఏళ్ల స్రవంతి ఆలేరు జడ్పీఎస్ఎఫ్‌లో 8వ తరగతి చదువుతోంది తల్లి మందలించిందని మనస్తాపానికి గురైన స్రవంతి పాఠశాలకు వెళ్తానని చెప్పి సికింద్రాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి ఒంటరిగా కూర్చొని ఏడుస్తోంది. ఇది గమనించిన మహబూబాబాద్ వాసి హెల్త్ ఎడ్యుకేటర్ నవీన్‌రాజ్‌కుమార్ బాలికను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోగా ఏడుస్తూ కూర్చుంది. దీంతో ఆయన మహబూబాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులు చైల్డ్‌లైన్ సిబ్బందికి విషయాన్ని తెలియజేసి బాలిక స్రవంతిని అప్పగించారు. జిల్లా బాలల సంరక్షణ కమిటీ ఎదుట బాలికను, ఆమె తల్లిని హాజరుపరుస్తామని జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ అధికారి అబ్దుల్, చైల్డ్‌లైన్ సిబ్బంది అరుణ పాల్గొన్నారు.


బాలికను చైల్డ్‌లైన్ సిబ్బందికి అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

ఆంగ్లంపై ఆసక్తి కలిగేలా బోధించాలి: ఎస్పీ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 3: పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులకు ఆంగ్లంపై భయాన్ని తొలగించి ఆసక్తిని కలిగించే విధంగా బోధించాలని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. మహబూబాబాద్‌లోని ఫాతిమా హైస్కూల్‌లో బుధవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. డీఈవో సత్యప్రియ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులను ప్రతీ పాఠ్యాంశాన్ని క్లుప్తంగా విని పరీక్షలకు సిద్ధపడేలా విద్యాబోధన చేయాలన్నారు. కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇమ్మడి శ్రీనివాస్ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించే విధంగా గ్రామర్‌పై అవగాహన కల్పించారు. సంఘ నాయకులు పి. శ్రీనివాస్ రవికుమార్‌లు ఐ-పాస్ 2018 అమలుపై ఉపన్యసించారు. కార్యక్రమంలో ఏఎంవో వెంకటేశ్వర్లు, ఏసీజీఈ శ్రీనివాస్‌రెడ్డి, డీసీఈబీ ఎన్. లింగయ్య, బత్తిని కొమురయ్య, బ్రహ్మం, రాంమ్మోహన్, సత్యనారాయణ, శ్యామలాదేవి, వినోద్‌కుమార్, అనిత, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, బెనర్జీ, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎస్పీ

ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

మహబూబాబాద్ క్రైం, జనవరి3: మహబూబాబాద్‌లో ఉదయం నుంచే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు ట్రాఫిక్ ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయనే ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ఇక నుంచి జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. మహబూబాబాద్ ఫారెస్టు కార్యాలయం సమీపంలో బుధవారం ఉదయమే తనిఖీలు చేపట్టారు. పట్టణ శివారు ఎల్‌బీజీ నగర్‌కాలనీ ఆటో డ్రైవర్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడాడు. బ్రీత్‌ఎనలైజర్ మిషన్‌లో పరీక్షించగా 280 రీడింగ్ వచ్చినట్లు ట్రాఫిక్ ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌కు అంతరాయం, ప్రమాదాలు సంభవించకుండా నిత్యం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాతో పాటు రెండు రోజులు జైలు శిక్ష విధిస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అందరూ పాటించాలన్నారు.


డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై అశోక్

మంత్రులను కలిసిన రెడ్యా, కవిత

మహబూబాబాద్ ఆంధ్రజ్యోతి, జనవరి 3: హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావులను బుధవారం డోర్నకల్ శాసన సభ్యులు డీఎస్.రెడ్యానాయక్, మానుకోట మాజీ ఎమ్మెల్యే మాలోతు కవిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే కవిత తెలిపారు. వారి వెంట మరిపెడ మండల కోఆప్షన్ సభ్యుడు అయూబ్‌పాషా తదితరులు ఉన్నారు.


కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాలోతు కవిత

ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థిని చేయూత

దంతాలపల్లి, జనవరి3: మండలంలోని పెద్దముప్పారం ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని ఇంజమూరి రేణుక బుధవారం డీజిటల్ ప్రొజెక్టర్, లైబ్రరి ఫర్నీచర్ అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.ఒక లక్షతో ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్, ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి కావాల్సిన ఫర్నీచర్‌ను అందించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, ఎంపీటీసీ రాజేశ్వరీ, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, పీఎస్ హెచ్‌ఎం.మల్లారెడ్డి, ఉపాధ్యాయులు నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శం : జేసీ


నర్సింహులపేటలో ఉపాధ్యాయురాలు ఎమ్డీ రిజ్వానాను సన్మానిస్తున్న జేసీ


తొర్రూరు ఏకశిల కళాశాలలో సావిత్రిబాయి జయంతి దృశ్యం

నర్సింహులపేట, జనవరి 3: సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే సేవలు నేటి మహిళాలోకానికి ఆదర్శనీయమని జాయింట్ కలెక్టర్ కె దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామన్నగూడెం శివారు బోడ్యాతండ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న ఎమ్డీ రిజ్వానాకు బుధవారం జిల్లా స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నాటి కాలంలో మహిళలను చైతన్య పరిచిన ఘనత సావిత్రిబాయి పూలేదేనన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, సంజీ, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఆవరణలో: సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్ ఆవరణలో సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ గవర్రాజు, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సునిత, ప్రిన్సిపల్ ఆనందబాబు, టీఆర్‌ఎస్వీ జిల్లా కో-ఆర్డీనేటర్ కొమ్మినేని సతీష్, గునిగంటి మోహన్, గౌస్, రమేష్, యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొర్రూరులో...

తొర్రూరు, జనవరి 3: పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే187వ జయంతి వేడుకలను నిర్వహించారు. సావిత్రిబాయి పూలేచిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అక్షరాస్యత పెంపు కోసం సావిత్రి బాయి పూలే ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా మూఢనమ్మకాల నుంచి మహిళలను చైతన్యవంతం చేయడం కోసం నిరంతరం పనిచేసిన మహిళగా సావిత్రిబాయిపూలే చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం మహిళలంతా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రంగు రాములు, శేఖర్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల జూనియర్ కళాశాలలో : పట్టణ కేంద్రంలోని ఏకశీల, గౌతమి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్.నాగవాణి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో : పట్టణ కేంద్రంలో టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకుడు వై.వెంకటయ్య, మేకల కుమార్, దర్గయ్య, మమత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో...

దంతాలపల్లి, జనవరి3: మండల కేంద్రంతో పాటు పెద్దముప్పారం, దాట్ల, బొడ్లాడ గ్రామంలో బుధవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పెద్దముప్పారం హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం పోరాడిన ధీరవనితనన్నారు. పూణేలోని బైడ్‌వాడలో ఆమె మహిళా పాఠశాలను ప్రారంభించిందన్నారు. ఆమె సేవలను ప్రజలు చిరకాలం గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాము, రేణుక, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో...

పెద్దవంగర, జనవరి 3: మండలంలోని కొరిపెల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు బైరి సురేందర్ మాట్లాడుతూ మహిళల విద్యావ్యాప్తి కోసం, స్త్రీల విముక్తి కోసం పనిచేసిన చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, కల్పన, ప్రభాకర్, మోతీరాం, లింగమూర్తి పాల్గొన్నారు.

చిన్నగూడూరులో...

చిన్నగూడూరు, జనవరి 3: సావిత్రి పూలే 187వ జయంతిని మండల కేంద్రంలో వివిధ రాజకీయ,ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించాయి.మండల కేంద్రంలో దాశరథి గ్రంథాలయం ప్రాంగణం,గుండంరాజుపల్లి,పగిడిపల్లి,ఉగ్గంపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీవీవీ జిల్లా అధ్యక్షుడు ఆంగోతు చందులాల్, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, పనునూటి విజయ్ పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో: స్త్రీ సమానత్వం కోసం పోరాడిన సామాజిక విప్లవకారిణి సావిత్రిభాయి అని టీ-మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుడు అల్వాల వీరయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య రామ్మూర్తినాయక్, టీఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడెల్లి వెంకన్నలు కొనియాడారు. బుధవారం మరిపెడలోని భార్గవ పంక్షన్ హాలులో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ జిల్లా కార్యదర్శి మేన భిక్షపతి, బాణాల రాజన్న, కొండయ్య, పుల్లూరి దేవయ్య, అనంతాచారీ, బాణాల ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.


పెద్దవంగర మండలం కొరిపెల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


మరిపెడలో సావిత్రి చిత్రపటానికి పూలమాల వేస్తున్న టీ-మాస్ నాయకులు


చిన్నగూడూరులో సావిత్రి బాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


దంతాలపల్లిలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు

తొందర పాటు నిర్ణయాలను విడనాడాలి : డీఎస్పీ


శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాజారత్నం

దంతాలపల్లి, జనవరి 3: ప్రజలు తొందర పాటు నిర్ణయాలతో విధ్వంసం సృష్టించకూడదని తొర్రూరు డీఎస్పీ రాజారత్నం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కుల మతాలకు అతీతంగా ఐక్యమత్యం కోసం శాంతి సమావేశంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి సీఐ చేరాలు అధ్యక్షత వహించగా, డీఎస్పీ రాజారత్నం ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ మత పెద్దలు, రాజకీయ నాయకులు, యూత్ సభ్యులకు పలు సూచనలు చేశారు. ప్రజలు శాంతియుతంగా ఉండేందుకు సహకరించాలన్నారు. అంతర్గత భద్రత కోసం పోలీసు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. భారత దేశం లౌకిక దేశం కాబట్టే మతాలకు, కులాలకు అతీతంగా జీవించాలన్నారు. గ్రామాల్లో విధ్వంసాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోనే మెదటిసారిగా దంతాలపల్లి మండలంలో శాంతి కమిటీ సమావేశంను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సీఐ చేరాలు, ఎస్సైలు నందీప్, రాజ్‌కుమార్, ఏఎస్సై అప్జల్, విజయరాజు, జడ్పీటీసీ వేణు, ఎంపీటీసీ కిషోర్, సర్పంచులు పర్శయ్య, రమేష్, వినోదఅశోక్, పద్మకొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సహకార పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 3: పట్టణ కేంద్రంలో గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సంఘం గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అందరికి ఉపయోగపడే రీతిలో క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగుళ్ల రంగనాథ్, నాయకులు పెరుమాండ్ల రమేష్, దూలం శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, డి.నాగేష్, పెరుమాండ్ల చక్రపాణి, రావులయాదగిరి, సీహెచ్. రమేష్, కె. వసుందర్, యు. శ్రీనివాస్, వెంకన్న, దేవేందర్, శీలం లింగన్న, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.


గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహబూబాబాద్

'శనివారం సెలవు ఇవ్వాలి'

కేసముద్రం, జనవరి 3: కేసముద్రం వ్యవసాయమార్కెట్‌కు ప్రతీ శనివారం సెలవు ప్రకటించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వోలం చంద్ర మోహన్, చిదిరాల వసంతరావులు కోరారు. ఈ మేరకు ప్రత్యేక హోదాకార్యదర్శి అంజిత్ రావుకు బుధవారం వారితోపాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. వారి వెంట బిజ్జాల వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ సంఘం బాధ్యులు వల్లభు వెంకటేశ్వర్లు, వోలం రమేష్, మురళి తదితరులున్నారు.

గిరిజనులు వదంతులను నమ్మొద్దు: డీఎస్పీ

గూడూరు, జనవరి 3: ఏజెన్సీ ప్రాంతాల్లో కొంత మంది సోషల్ మీడియా ద్వారా వదంతులు సృష్టిస్తున్నారని, ఇలాంటి వదంతులను గిరిజనులు నమ్మకుండా సంయమనం పాటించాలని మహబూబాబాద్ డీఎస్పీ ఏ. నరేష్‌కుమార్ అన్నారు. గూడూరు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల సమస్య సున్నితమైనదని, వారు తమ హక్కుల కోసం ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం, గార్ల, బయ్యారం మండలాల్లో ఉద్రిక్త పరిస్థితులు 90 శాతం తగ్గుముఖం పట్టాయని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఆదివాసీ, లంబాడీలు ఎలాంటి ఆందోళనలు చేపట్టవద్దని సూచించారు. ఈ నెల 4నుంచి కొన్ని కార్యక్రమాలు చేస్తామని ఆదివాసీలు, లంబాడీలు తమకు దరఖాస్తు చేసుకున్నారని, ఎవ్వరికీ అనుమతులు ఇవ్వలేదని, ఆందోళనలు చేపట్టితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గూడూరులో నేడు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు, రూ.2500,1500, 1000 చొప్పున మొదటి ముగ్గురు విజేతలకు నగదు బహుమతులు ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. 14 వేల పోలీస్ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ రానుందన్నారు. జిల్లా కేంద్రంలో హైదరాబాద్‌కు చెందిన భాగ్యలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తారని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2కె రన్‌లో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్సైలు ఎస్కే యాసిన్, టి. రామారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

'ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంజీవ, కొండ్ర ఎల్లయ్య అన్నారు. సదరు డిమాండ్‌తో కలెక్టరేట్ ఎదుట బుధవారం సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో డప్పుకొట్టి, చెప్పుకుట్టే కళాకారులకు రూ. 2 వేలు పింఛన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గుట్టయ్య, శ్రీను, సాంబశివరావు, కొండ్ర శ్రీనివాస్, యుగంధర్, సుజాత, భాగ్యమ్మ, రాధ, సుధారాణి, హేమలత, సమ్మక్క, యశోద, క్రాంతి పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ వేణుగోపాల్‌కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గుండెపాక ఉప్పలయ్య, తూళ్ల వెంకన్న, బిర్రు యాకయ్య, తూళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ బిల్లును శీతాకాల పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కేసముద్రం తహసీల్దార్ యోగీశ్వర్‌రావుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు జల్లె యాకాంబ్రం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కంటిపూడి అరుణ్‌కుమార్, మిట్టగడుపుల జలేందర్, కట్కూరి ప్రేమ్, కొమ్ము రామకృష్ణ, వల్లందాసు రవి, దైద యాకాంబ్రం, కొమ్ము నరేష్, పెండెల రవి, కడారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పాశం సాంబయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కొట్టె ఉపేందర్, బాషికాల యాకాంబ్రం, వెంకటేష్, వెంకటయ్య, కందిక కృష్ణ, బోడ వెంకన్న, హెచ్.శివ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులను కాలరాస్తున్న కేసీఆర్ సర్కార్

మహబూబాబాద్ టౌన్, జనవరి3: రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ పాలకులు ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మాదిగరిజర్వేషన్ పోరాటసమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌తో ఉపవాసదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణను అరెస్ట్ చేయడాన్ని నిరసనస్తూ సంఘం ఆధ్వర్యంలో మానుకోట తహసీల్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కందిపాటి భిక్షపతి, పులి సతీష్, తుడుం లక్ష్మణ్, మీసాల సురేష్, పోలెపాక ప్రవీణ్, మంద సంపత్, శ్రావణ్, మహేందర్, రజియా, రామారాజు పద్మ, యాకమ్మ, క్రైక, బుచ్చమ్మ, ఇమామ్, గంగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక సేవలో పునరంకితం కావాలి'



గోకుల యువసేన అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు అడ్డగోడ నరేష్‌యాదవ్

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: ప్రతీఒక్కరు ఇతరులకు సాయం చేస్తూ సామాజికసేవలో పునరంకితం కావాలని మానుకోట గోకుల యువసేన అసోసియేషన్ (ఎంజీవైఏ) జిల్లా అధ్యక్షుడు అడ్డగోడ నరేష్ యాదవ్ అన్నారు. ఎంజీవైఏ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ స్థానిక సమ్మెక్క జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలకు సాయం చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, విద్యాభివృద్ధికి ఆర్థిక సాయం, మూఢనమ్మకాల నిర్మూలనపై గ్రామాల్లో చైతన్యసదస్సులు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సమ్మెక్క విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాడెంట్ అడ్డగోడ కల్యానారేష్, గౌరవాధ్యక్షుడు గుండు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి ఎడ్ల వేణుమాధవ్, కమటం రమేష్ కొంపెల్లి వెంకటయ్య, దేశబోయిన రవీందర్, బయ్యారం వీరన్న, ఎడ్ల రమేష్, బొట్ల యాకయ్య, ఆవుల దొడ్డి వెంకట్, అర్రం రమేష్‌చందర్, రేఖవర్మ యాదవ్, గోగుల ప్రశాంత్, వంగ ఉమేష్, అశోక్, మల్లేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు'

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర పాలకులకు ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా ప్రధానకార్యదర్శి నర్రా శ్రావణ్ అన్నారు. మహారాష్ట్రలోని పూణె సమీపంలో కోరెగావ్ గ్రామంలో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తూ డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో అనేక ఏళ్లకిందట దుర్భర జీవితాల విముక్తి కోసం బ్రాహ్మణ పీష్వా పాలకులపై ప్రజలు యుద్ధం చేసి చారిత్రక విజయం సాధించారని తెలిపారు. అందుకు చిహ్నంగా కోరెగావ్ విజయస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న దళితులపై ఆర్ఎస్ఎస్, మతోన్మాదులు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి చర్యలు మానుకోకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కురాకుల పాల్, వెంపటి సాయి, చుక్క ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, అభిలాష్, గుట్టయ్య, కృష్ణ పాల్గొన్నారు.

'దళితులపై దాడులు చేసిన వారిని శిక్షించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 3: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్ గ్రామంలో దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ, టీబీఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్, ఎస్సీఎస్టీ, బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో బుధవారం సదరు సంఘాల ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి సుధాకర్, దర్శనం రామకృష్ణ, దార్ల శివరాజ్, పొన్నాల యుగేందర్ మాట్లాడారు. శాంతియుతంగా భీమా కోరేగావ్ వెళ్లిన దళితులపై దాడులు చేయటం హేయమైన చర్య అని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర, మహారాష్ట్ర ప్రభుత్వాలదే అని విమర్శించారు. కార్యక్రమంలో బోడ లక్ష్మణ్‌నాయక్, అంబరీష, వీరన్న, వెంకన్న, అరుణ్, సురేష్, రవి, కిరణ్, భాస్కర్‌నాయక్, చందులాల్ పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నిక

కేసముద్రం, జనవరి 3: కేసముద్రం రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌ను బుధవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం చంద్రమోహన్, జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు వోలం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నియమించారు. ఈ సంఘం అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిగా వోలం రమేష్, కోశాధికారిగా వోలం మురళిని నియమించినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



వెంకటేశ్వర్లు, రమేష్, మురళి

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు 'మాసబత్తిని'

సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

మహబూబాబాద్ రూరల్, జనవరి 3: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాసబత్తిని వెంకటమల్లు ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో దివంగత వెంకటమల్లు వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఆయన స్మారకస్థూపం వద్ద వెంకటమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తనదైన పాత్రను పోషించి ఈ ప్రాంతంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. పేదల పక్షాన పోరాడిన ఉద్యమకారుడు మాసబత్తిని వెంకటమల్లు అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు అజయ్, దాస్యం రాంమూర్తి, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, నర్రాశ్రావణ్, సాంబలక్ష్మి, యాకమ్మ, కిష్టయ్య, విజయలక్ష్మి, మాధవి, శ్రీనివాస్, పద్మ, అలీమా, రమేష్, వెంకటేష్, సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

36 మంది కార్యవర్గ సభ్యుల నియామకం

కేసముద్రం, జనవరి 3: కాంగ్రెస్ కేసముద్రం మండల కార్యవర్గసభ్యులుగా 36 మందిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ దస్రూనాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వీరిలో వివిధ గ్రామాల నుంచి ఎలగలబోయిన వెంకన్న, తండా వెంకటేశ్వర్లు, అల్లం నాగేశ్వర్‌రావు, బండారు దయాకర్, మూలగుండ్ల గాలయ్య, ముదిగిరి చిన్నసాంబయ్య, అన్నంగంటి సూరయ్య తదితరులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

'అడ్మిషన్ల నిర్ణయం మానుకోవాలి'

గూడూరు, జనవరి 3: వచ్చే విద్యా సంవత్సరానికి గానూ ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో అడ్మిషన్లను జనవరి 3 నుంచి అనుమతించడం నిర్ణయం సరైంది కాదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. జాన్‌నాయక్ అన్నారు. గూడూరులో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని, ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడం సరికాదన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 8శాతం బడ్జెట్ కేటాయించి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కులాల పేరిట గురుకులాలు ఏర్పాటు చేయడాన్ని డీటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. భాస్కర్, సుమన్, మోతీలాల్, నిర్మల, రవిప్రసాద్, భీముడు, విజయ, బాలాజీ, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

23న లయన్స్ ఆధ్వర్యంలో 'మాస్టర్‌మైండ్స్'

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: లయన్స్‌క్లబ్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగ్రౌండ్స్ సమీపంలో ఈనెల 23న సాయంత్రం 4 గంటలకు మాస్టర్‌మైండ్స్ క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అనుమాల వెంకటేశ్వర్లు, డాక్టర్ బానోత్ వీరన్న, కోశాధికారి పుప్పాల నాగార్జున ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీ స్కూల్, కళాశాల నుంచి 10 మందికి మించకుండా విద్యార్థులను పంపించాలని సూచించారు. ఎంట్రీలను ఈ నెల 15 సాయంత్రం 5 గంటలలోపు అందజేయాలన్నారు. మహబూబాబాద్‌లోని సింధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెల్, 9440146579, శ్రీచందన జ్యూవెల్లర్స్ సెల్: 8121513402లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

'డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి'

తొర్రూరు, జనవరి 3: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు అజ్మీర దేవేందర్ కోరారు. బుధవారం కళాశాలలో పీడీఎస్‌యూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు శాశ్వత భవనం నిర్మించాలని కోరారు. జూనియర్ కళాశాలలో కొన సాగుతున్నందున విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కళాశాల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా బచ్చలి రాజు, ఉపాధ్యక్షురాలుగా గుగులోతు మంజుల, కార్యదర్శిగా బొర్ర నవీన్, కోశాధికారిగా స్వప్న, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పనికిరాని దోబీ ఘాట్లు

- ఇబ్బందులు పడుతున్న రజకులు
- పట్టించుకోని అధికారులు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు: రజకులు తమ కుల వృత్తి ద్వారా ఉపాధి పొందడం కోసం ప్రభుత్వం నిర్దేశించిన చాకి రేవుల లక్ష్యం నెరవేరకుండా పోతోంది. మండలం లోని అధిక శాతం రజకులు తమ కుల వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వారి కోసం మండలంలోని వెలికట్ట గ్రామ చెరువు కట్టకు దిగువన ప్రభుత్వం చాకిరేవులను నిర్మించింది. దీని నిర్మాణం జరిగి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క సారి కూడా దుస్తులు ఉతికిన దాఖలాలు లేవు. దోబీ ఘాట్ల చుట్టూ ముళ్లకంపలు పెరిగి వృథాగానే మిగిలియి. చాకిరేవులను నిర్మించిన ప్రభుత్వం దానికి కరెంటు సౌకర్యం, నీటి వసతి కల్పించకపోవడం, రజకుల కోసం ప్రత్యేక షెడ్డు, స్నానాల గదిని ఏర్పాటు చేయకపోవడంతో లక్షలు వెచ్చించి నిర్మించిన చాకిరేవులు నిరుపయోగంగా మారాయి. దీంతో రజకులు చెరువు గట్టునే దుస్తులు ఉతుకుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. చాకి రేవులను నిర్మించిన ప్రభుత్వం దాని పర్యవేక్షణ బాధ్యతలు రజక సంఘాలకు, గ్రామపంచాయతీ లకు అప్పజెప్పాలని రజకులు కోరుతున్నారు.


వెలికట్టలో నిరుపయోగంగా మారిన దోబీఘాట్లు

చెరువు నీరు కలుషితం

చాకిరేవులు నిరుపయోగంగా మారడంతో రజ కులు స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలను ఆశ్ర యిస్తున్నారు. చెరువు నీరు కలుషితం అవుతుంది. ఈ చెరువులో మత్స్యకారులు చేపపిల్లలను పోసి పెంచుతుంటారు. దుస్తులు ఉతికిన సబ్బునీరు, మురి గతో అవి మనుగడ సాగించలేక మృత్యువాతపడే అవకాశముందని మత్స్యకారులు ఆందోళన చెందు తున్నారు. ఈ నీటిని పశువులు తాగడం వల్ల కూడా అదే పరిస్థితి ఎదురవుతుంది. రైతులు కూడా ఈ నీటిని వ్యవసాయ సాగుకు ఉపయోగిస్తుండడంతో పంటల ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. దోబీ ఘాట్ల వద్ద నీటిసౌకర్యం కోసం బావిని నిర్మించినప్ప టికీ అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకపోయేసరికి ఇప్పటికీ వృథాగానే ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోబీఘాట్లను ఉపయోగంలోకి తీసుకోవా లని పలువురు కోరుతున్నారు.

అన్ని గ్రామాల్లో దోబీ ఘాట్లు నిర్మించాలి

– మాదారపు సైదులు, రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు



అన్ని గ్రామాల్లోని చెరువుల సమీపంలో దోబీఘాట్లను నిర్మిం చాలి. ప్రతి దోబీఘాటు వద్ద బోరు మోటారు సౌక ర్యం కల్పించాలి. రజక వృత్తికి ఉపయోగించే పరిక రాలను ప్రభుత్వమే సమకూర్చాలి. ఉపాధి లేకపో వడం మూలంగా అనేక మంది కుల వృత్తి మాను కొని వలస పోవాల్సిన దుస్థితి నెలకుంది.

10 నుంచి మండల స్థాయి కబడ్డీ పోటీలు

మరిపెడ, జనవరి 3: మండల స్థాయి కబడ్డీ పోటీలను 10 నుంచి13వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు క్రీడా నిర్వాహకులు బానోతు బాలునాయక్, జాటో తు బాలు, బీ వెంకన్నలు తెలిపారు. బుధవారం మరిపెడలో వారు మాట్లా డుతూ మండలంలోని ఆనేపురం స్టేజి, ముత్యాలమ్మ గుడి వద్ద క్రీడ స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈక్రీడల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ 10,116, ద్వితీయ బహుమతి రూ 5,116లతో పాటు షీల్డ్ అందజేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీ ఫీజ్ రూ 250లు అన్నారు. 77310 61112, 99892 14768 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

సబ్సిడీ గొర్రెలతో ఆర్థిక పురోగతి

• మండల పశువైద్యాధికారి యూనీస్

నర్సింహులపేట, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ గొర్రెలతో యాదవులు ఆర్థిక పురోగతిని సాధించాలని మండల పశువైద్యాధికారి యూనీస్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో సబ్సిడీలో అందజేసిన గొర్రెల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని పది గ్రామాల పరిధిలో 335 యూనిట్లకు గాను 254 యూనిట్లు 5334 గొర్రెలు యాదవులకు సబ్సిడీలో మంజూరు చేశారన్నారు. దీనిలో భాగంగా పెద్దనాగారం గ్రామంలో 24 యూనిట్ల గొర్రెలు పంపిణీ చేశామ న్నారు. మండల వ్యాప్తంగా ఇంకా 81 యూనిట్లు మంజూరు చేస్తే టార్గెట్ పూర్తి అవుతుందన్నారు. సబ్సిడీ గొర్రెలు పెంచకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవ న్నారు. అనంతరం యాదవ సంఘం నాయకులు వైద్యాధికారికి సన్మానం చేసి గొర్రె పిల్లను బహూకరించారు. కార్యక్రమంలో పెద్దగొల్ల రాములు, సారకోల గొల్ల సోమయ్య, పాక ఉప్పలయ్య, గంట మహేష్, గౌరయ్య, చంద్రయ్య, లింగయ్య, సాయిలు, కొమురెల్లి, వెంకన్న పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

• జడ్పీటీసీ కమలాకర్

పెద్దవంగర, జనవరి 3: మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన జడ్పీటీసీ కమలాకర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధితో పాటు నిరుపేదలకు ఆర్థికంగా వృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నా రు. సంక్షేమ పథకాలను అందివడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని వారి అభివృ ద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, పాలకుర్తి యాదగిరి రావు, సాయిలు, వెంకట్రామయ్య, సమ్మయ్య, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

• న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి

తొర్రూరు, జనవరి 3: మహారాష్ట్రలోని కోరేగావ్ ప్రాంతంలో దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కొత్త పల్లి రవి కోరారు. బుధవారం ఆయన ముఖ్యనాయకుల సమావేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మైనార్టీలు, దళితులకు రక్షణ లేకుండా పోతుం దన్నారు. ఇప్పటికైనా దాడులకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించా లని కోరారు. సమావేశంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, పొండ్ర బీకూ, తండా సురేష్, దేవా తదితరులు పాల్గొన్నారు.

'మందకృష్ణను తక్షణం విడుదల చేయాలి'

తొర్రూరు, జనవరి 3: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను తక్షణం విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వెల్పుల రమేష్ కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బచ్చలి వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి జగన్, ఎన్. వెంకటరమణ, జి. ప్రసాద్, అంజనే యులు, యాకయ్య, ఎం. వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరులో 444.73 క్వింటాళ్ల పీడీఎస్ నిల్వ

• తహసీల్దార్ పాటిబండ్ల సురేష్‌బాబు

దంతాలపల్లి, జనవరి 3 :ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న పీడీఎ స్(పబ్లిక్ డిస్ట్రిబ్యూట్ సిస్టమ్)రైస్ డిసెంబరు మాసం క్లోసింగ్ బ్యాలెన్స్ కింద 444.73గా నిల్వ ఉన్నట్లు తహసీల్దార్ పాటిబండ్ల సురేష్‌బాబు తెలిపారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎఫ్ఎస్సీ కింద 32క్వింటాళ్ల 93 కిలోలు, ఎఫ్ఎ స్సీ కింద 411.80క్వింటాళ్ల రైస్ మిగులు నిల్వగా చూపించామన్నారు. ఇందుకు కారణం లబ్ధిదారులు ఆయా షాపుల నుంచి బయోమెట్రిక్ పద్ధతిలో వచ్చి తీసుకె ళ్లడం లేదన్నారు. దీంతో క్లోజింగ్ బ్యాలెన్స్ కింద ఉన్నతాధికారులకు మొత్తంగా 444.73క్వింటాళ్ల పీడీఎస్‌ను చూపించామన్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి'

దంతాలపల్లి, జనవరి 3 :అమ్మఒడి అనాథ శరణాలయ విద్యార్థులు ఉన్నత శిఖరా లను అధిరోహించేందుకు పట్టుదలతో చదువా లని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టి.మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పెద్దముప్పారం అమ్మఒడి అనాథశరణాయం లోని పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో కష్టపడ్డ వారికే ఫలితం దక్కుతుందన్నారు. అందుకు చదువులో రాణిస్తే ఉన్నత శిఖరం చేరడంలో సులవుగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా 15 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రధానకార్యదర్శి అశోక్, సభ్యులు రాము, రాకేష్, వెంకన్న, లక్ష్మీనారాయణ, ఏలేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

'విద్య రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలి'

మరిపెడ, జనవరి 3: విద్యారంగంలో పేరుకుపో యిన సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలేపాక వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీలలో వరంగల్‌లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బడ్జెట్‌లో విద్యారంగానికి కేంద్రం 10శాతం, రాష్ట్రం 30 శాతం నిధులు కేటాయించా లన్నారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి ప్రైవేట్, కార్పొ రేట్ రంగ విద్యాసంస్థలకు రెడ్ కార్పొరేట్‌ను పరిచింద న్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి భూక్య ప్రవీణ్, శ్రీను, బానోతు రవి, సుమన్, భూక్య కుమార్, చంద్, నగేష్ పాల్గొన్నారు.

పశువైద్యానికి కాంపౌండరే దిక్కు..!

చిన్నగూడూరు, జనవరి 3: పశు వైద్యం రైతులకు అందటం లేదు. పశువైద్యా ధికారుల మొక్కుబడి విధి నిర్వహణ పాడి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తోంది. మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పది గంటలకే తాళం వేసి ఉన్న పశువైద్యశాలకు రోగాల బారిన పడిన జీవాలు తీసుకుని వచ్చి రైతులు గంటల పాటు నిరీక్షించారు. అయినప్పటికీ వైద్యరాలు రాకపోవటంతో అప్పుడే వచ్చిన కాంపౌండర్ తనకు తోచిన వైద్యం చేశాడు. పశువైద్యాధికారి జిల్లా కేంద్రం నుంచి అప్అండ్‌డౌన్ చేయటం మూలన పశువులకు సరైన వైద్యం అందటం లేదని ఆయా తండాలకు చెందిన గిరిజన రైతులు వాపోతున్నారు.


తాళం వేసి ఉన్న పశువైద్యశాల ఎదుట పశువైద్యం కోసం మేకతో ఎదురు చూస్తున్న రైతు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, జనవరి 3:మండలంలోని పెద్దముప్పారానికి చెందిన వీఆర్‌ఏ ఎస్కే యాకూబ్‌అలీకి బుధవారం రోడ్డు ప్రమా దంలో గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం యాకూబ్‌అలీ విధుల నిమిత్తం సూర్యాపేట రోడ్డు వైపు నుంచి తహసీల్దార్ కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై వస్తుం డగా బైక్ అదుపు తప్పి కాళ్ళు, చేతికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కుక్క కాటుతో ఒకరికి గాయాలు

దంతాలపల్లి మండలంలోని పెద్దము ప్పారం గ్రామానికి చెందిన పల్లె సంతోష్‌కు మార్‌కు బుధవారం వీధి కుక్కలు గాయపర్చ డంతో చికిత్స నిమిత్తం పీహెచ్‌సీ వైద్యుడు అక్షయ్ ఎంజీఎంకు రెఫర్ చేశారు. ఈసంద ర్భంగా అక్షయ్ మాట్లాడుతూ సంతోష్‌కుమార్ తలకు వీధి కుక్కలు తీవ్రంగా గాయపర్చ డంతో ప్రాథమిక చికిత్స చేసి వరంగల్ ఎంజీ ఎంకు రెఫర్ చేశామన్నారు.

ఆటో యూనియన్ నూతన కార్యవర్గం



జె బిక్కునాయక్, అజ్మీర వీరన్న

నర్సింహులపేట, జనవరి 3: మండ లంలోని పెద్దనాగారం స్టేజి వద్ద తెలంగాణ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుగు లోతు బిక్కునాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఉపాధ్యక్షుడు అజ్మీర మోహన్, గౌరవ అధ్యక్షుడిగా కొమ్ము సాంబయ్య, కోశాధికారిగా చెలమల్ల నరేష్, సభ్యులుగా చెలమల్ల భాస్కర్, కె కృష్ణ, భద్రూనాయక్, ఎం ఉపేం దర్, ఏ కొండయ్య, ఏ చందులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారని తెలిపారు.

'సమాజ్‌వాది పార్టీతోనే సామాజిక న్యాయం'

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ) తోనే సామాజిక న్యాయం సాధ్యమవి ఆపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి అన్నారు. హైదరాబాద్‌లోని ఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర నాయకులు రవీందర్, నర్సింహాల ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్‌కు చెందిన కొప్పుల రమేష్ పార్టీలో చేరారు. ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధించేందుకు యువ నాయకత్వం ఎస్పీలోకి రావాలన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

వేడుకల్లో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, అధికారులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 3: జిల్లావ్యాప్తంగా భారతీయ తొలి ఉపాధ్యాయినీ, భారతీయ మహిళా రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆధునిక భారతదేశంలో పాఠశాలను స్థాపించి చదువు నేర్పించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అని కొనియాడారు. వితంతు స్త్రీలను చేరదీసి కొత్త జీవితాన్ని ప్రసాదించిన మాతృమూర్తి అని, ఆమె సమాజాభివృద్ధికి చేసిన కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు.



మహబూబాబాద్ గంగపుత్ర భవన్‌లో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జేసీ, ఎమ్మెల్యే



మానుకోటలో నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు

కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

పట్టణంలోని గంగపుత్ర భవనంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉత్తమమహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేసీ కె.దామోదర్‌రెడ్డి సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జిల్లా జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ, నాయకులు మందుల శ్రీరాములు, లచ్చిరాంనాయక్, పార్నంది రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు శంతన్‌రామరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకన్న, మల్లయ్య, యాదగిరి, దేవేంద్రాచారి, ఉపేందర్, రవి, హన్మంతు, సోమయ్య, శ్రీకాంత్, కిరణ్, రాజేష్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ లక్ష్మణ్, ఎస్‌జెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, రాములు, సుధాకర్, కిరణ్, భద్రునాయక్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీచైతన్య ఒకేషనల్ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి వేడుకల్లో నాయకులు మాలోతు శాంతికుమార్, రాజు, యాకూబ్, రాజేందర్, మహేందర్, శరత్, ప్రతాప్, నలీన్ పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ఎన్ నగర్ కాలనీలో, బేతోలు గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో సమ్మెట రాజమౌళి, పంజాల ఉపేంద్ర, మల్లయ్య, నాగన్న, శ్రీను, భార్గవి, గోపి, పుష్ప, సునిత, సుగుణ, కల్పన, తోట బిక్షం, దుడ్డెల రాంమ్మూర్తి, శ్రీను, పీరయ్య, ఖాదర్‌బాబా, వెంకన్న, సురేష్, నాగన్న, యశోద, రమ, స్వరూప పాల్గొన్నారు.

మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నీలం శ్రీనివాస్, జడ్పీటీసీ ఎం.వెంకన్న, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, గోపి, శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, సతీష్, కనకయ్య, నర్సింహారావు, కిరణ్, మదన్‌గోపాల్, చంద్రశేఖర్, శంతన్ రామరాజు, మురళి, కిరణ్, వసంత్ పాల్గొన్నారు.

కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో గిరిప్రసాద్ నగర్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర మహేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, రేణుక, స్వరూప, చంద్రకళ, మల్లమ్మ, సావిత్రి, మౌనిక, రజిత, లింగ్యా, నారాయణ, హరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో గుండ్లకుంట కాలనీలో నిర్వహించిన వేడుకల్లో గాడిపల్లి ప్రమీల, జయమ్మ, వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ, భద్రమ్మ, స్వరూప, సుశీల, పద్మ, వీరమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

మహబూబాబాద్ మండల ఎమ్మార్సీలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస శ్రీనివాస్, నాయకులు గోవర్ధన్, సదానందం, భావ్‌సింగ్, ఉపేందర్, శ్రీనివాస్, రాజు, అంజయ్య, విద్యాసాగర్, వెంకట్రాంనర్సయ్య, రాజేందర్, కార్తీక్, రవి, వెంకటేశ్వర్లు, సతీష్ పాల్గొన్నారు.

అమనగల్, కంబాలపల్లిలో..

అమనగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న, రమేష్, సదానందం, దుర్గయ్య, యుగంధర్, ఉస్మాన్, వేణుగోపాల్, రామాచారి, అరుణ, హైమావతి, షమీన్, ప్రవీణ్ పాల్గొన్నారు. కంబాలపల్లి పాఠశాల హెచ్ఎం మైస శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజు, సతీష్‌కుమార్, వెంకటేశ్వర్లు, వెంకట్రామనర్సయ్య, గురునాథరావు, శ్రీవాణి, ఉపేందర్, మహేష్, గణేష్, కిషన్, నారాయణ, కాశీనాథ్, వనజ, శ్రీధర్, వెంకటరమణ పాల్గొన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో..

స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించే విధంగా పాఠశాలలను స్థాపించి వారిని చైతన్యం చేసిన మహానుభావురాలు సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమృతయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, డీడీ రావూరి రాజు, హెచ్‌డబ్ల్యూవో బాలరాజు, పేరెంట్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, వెంకటమ్మ, వార్డు కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, ఎమ్డీ.ఫరీద్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, వీరన్న పాల్గొన్నారు.

నలంద డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, హరినాయక్, భూక్య వీరన్న, మైస నాగయ్య, నాగేశ్వర్‌రావు, శంకర్, ఎన్.సాయి పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏబీఎస్ఎఫ్, టీబీఎస్ఎఫ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ జి.పోషయ్య, సీపీడీసీ సభ్యులు సాదుల శ్రీనివాస్, చుక్కల ఉదయ్‌చందర్‌లు నివాళులర్పించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి ఉపేంద్రం, దార్ల శివరాజ్, ఇనుగుర్తి సుధాకర్, దర్శనం రామకృష్ణ, పొన్నాల యుగంధర్, బొడ్డుపల్లి రజిత, వెల్ది నాగమణి, రమావత్ పావని, అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ మహిళా కళాశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోతు కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్డీవో భాస్కర్‌రావు, డీడీ రావూరి రాజు, మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యప్రసాద్, డాక్టర్ చింత రమేష్, నర్మద, వెంకటనారాయణ, రామరాజు, కామసంజీవరావు, చిట్టిబాబు, పుష్ప, సమత, రజనీ, లావణ్య, మనీషా తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు, జనవరి 3: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఎమ్మార్సీలో నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎ.విజయలక్ష్మీ, పి.రమాదేవి, పి.విజయ, వై.అరుణ, ఎల్.సరిత, టి.రమాదేవిలను సన్మానించారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో గుగులోత్ రాము, బీరవెల్లి నర్సింహరెడ్డి, కూరపాటి వెంకటేశ్వర్లు, మద్ది లింగమూర్తి, మాలతీలత, శ్రీధర్, బిక్కు, అజీమున్నీసా, గోపాల్‌రెడ్డి, యుగేందర్, చంద్రశేఖర్, లక్ష్మణ్, రజిత, వీరభద్రశర్మ, వెంకట్‌రెడ్డి, రంజాన్, బుచ్చిరామయ్య, పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం, జనవరి 3: విలేజీ కేసముద్రం శ్రీవివేకవర్ధిని హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శ్రీలత, శ్రావణి, ధనలక్ష్మి పాల్గొన్నారు. ఉప్పరపల్లి జడ్పీహైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం విజయసుశీల, కన్న సాంబయ్య, మంద ప్రవీణ్, స్టేషన్ కేసముద్రం బ్రహ్మంగారితండాలో ఎన్.వెంకటేశ్వర్లు, ఇస్లావత్ తిరుపతి, ఎస్.వేణుకుమార్, డి.సుమన్, జవహర్‌లాల్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి వాసికి పూలే విశిష్ట సేవా పురస్కారం

కేసముద్రం, జనవరి 3: మండలంలోని ఇనుగుర్తికి చెందిన నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ దార్ల భాస్కర్‌కు సావిత్రిబాయిపూలే ప్రజా సంక్షేమ సంఘం (ఎస్‌పీపీఎస్‌ఎస్) సంస్థ ఆధ్వర్యంలో పూలే విశిష్టసేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు హన్మకొండలోని అంబేద్కర్‌భవన్‌లో బుధవారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాతో భాస్కర్‌ను సత్కరించారు.



మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, సీపీడీసీ సభ్యులు

వాసవీక్లబ్ కపుల్స్ కమిటీ ఎన్నిక

నేడు మానుకోటలో ప్రమాణస్వీకారం

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: వాసవీక్లబ్ కపుల్స్ మానుకోట శాఖ -2018 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేమిశెట్టి విద్యాసాగర్-సత్యవతి, ప్రధానకార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్-మాధవి, కోశాధికారిగా మాశెట్టి అంబరీష-శైలజలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో 4న రాత్రి 7.30 గంటలకు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాలె యోగీశ్వర్‌రావు, జేసీ కె.దామోదర్‌రెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ గుండా ప్రకాష్‌రావు తదితరులు హాజరవుతున్నారు.



నూతనంగా ఎన్నికైన వేమిశెట్టి విద్యాసాగర్- సత్యవతి, బొల్లం శ్రీనివాస్-మాధవి, మాశెట్టి అంబరీష-శైలజ దంపతులు

'స్వచ్ఛమానుకోట సాధనకు ప్రజలందరూ సహకరించాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: మహబూబాబాద్ పట్టణాన్ని స్వచ్ఛమానుకోటగా తీర్చిదిద్దామని, పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, కమిషనర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మహబూబాబాద్‌లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు పారిశుధ్య సిబ్బందికి బుధవారం ప్లాస్టిక్ బకెట్లను పంపిణీ చేశారు. స్వచ్ఛయాప్‌ను ప్రతీఒక్కరు డౌన్‌లోడ్ చేసుకుని పట్టణంలో ఎక్కడ చెత్త ఉన్న వెంటనే అందులో ఫోటోలు పెడితే వెంటనే పారిశుధ్య సిబ్బంది అక్కడికి చేరుకుని చెత్తను తొలగిస్తారన్నారు. 10వ వార్డులో చెత్త సేకరణకు ప్లాస్టిక్‌బకెట్ల కోసం వార్డు కౌన్సిలర్ ఎమ్డీ.ఫరీద్ వేతనం నుంచి రూ. 2100 అందజేశారు.



సిబ్బందికి ప్లాస్టిక్ బకెట్లను అందజేస్తున్న చైర్‌పర్సన్ ఉమ, కమిషనర్



DIRECT WALK IN INTERVIEW
★ Wanted Marketing Officers, Managers, Desk Officers, Team Leaders, No Education Bar, (Communication & Pressure Handling) Skills Required. Salary+Incentives. Opportunity in ur Home Town (TG & AP). Cont : 9100068580, 9515734274

AJW-445520

వెంటనే కావలెను
★ వరంగల్, హన్మకొండ చౌరస్తా మరియు హంటర్ రోడ్, మామునూర్ నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. లేడి రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం+ ESI, EPF. సంll 7330275192

AJW-440141

WANTED
★ హన్మకొండ, వరంగల్ సిటిలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 9000 – 12000, సంప్ర : 7097364231

AJW-440192

WANTED
★ చిట్‌ఫండ్‌లో పనిచేయుటకు మండలాలవారిగా మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్ : 8317513364

AJW-11571

WANTED TEACHERS
★ Little Minds E/M School, Chilkodu, Dornakal (Mdl) Mahabubabad (Dist) Qly : Any Degree, Classes Pre-Primary, Primary, Sub : All Subjects. Cont : 9652812380, 8008701213, 6281678236

AJW-439784

మార్కెటింగ్ & సేల్స్
★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ నుండి Hyd నేషనల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్ స్త్రీ / పు 25 సంll పై బడిన వారు కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 9989423087

AJW-440193

అర్జంట్‌గా కావలెను
★ Wgl, Hnk, Kzpt లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, M/F, టెలికాలర్స్, రిసెప్షనిస్టు, సేల్స్‌ఎగ్జిక్యూటివ్ అర్జంట్‌గా కావలెను. జీతం : 6000 నుండి 10,000/- వరకు పూర్తి వివరాలకు సంప్ర : 9494922450

AJW-439793

అర్జెంటుగా కావలెను
★ మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్ లీడర్స్, లేడి టెలికాలర్స్ (స్త్రీ / పు) అర్జెంట్‌గా కావలెను. జీll 12-16 వరకు రూll భోll ఫ్రీ చదువు, అనుభవం అవసరం లేదు. సంప్ర : 8374328303, 8374831775

AJW-427644

WANTED
★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సంll సెల్: 81791 47174, 88869 84931

AJY_438657

WANTED
★ Wanted English Teacher for Classes I to VII. English Fluency is must. Salary Negotiable, Full Time. Cont : Creative High School (E.M), Kothure, HNK. Cell : 9182538110

AJW-3851

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను
★ Digital Ads డిస్ట్రిబ్యూషన్ కొరకు హైదరాబాద్, వరంగల్, నల్గొండ కు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్రll CTK Ads Pvt. Ltd. WGL. Cell : 9700361807

AJW-445704

WANTED
★ హన్మకొండ, వరంగల్ నగరాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10th, Inter, Degree M/F BS.c Nursing One Year Exp, Data Entry Job Consultancy. Cont : 7675930201, 9121340401

AJW-445705

కావలెను
★ మా సంస్థలో ఉద్యోగాలకై కనీస విద్యార్హత Degree/MBA కలిగిన ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం ఉన్న యువతీ, యువకులైన అభ్యర్థులను ఆహ్వానిస్తుంది. రూll 20,000/-ల వరకు జీతం. తేది : 7-01-2018 ఆదివారం ఉదయం 11 గంటలకు RLK కాంప్లెక్స్, హంటర్ రోడ్, వరంగల్ నందు ఇంటర్వ్యూలకై హాజరు కాగలరు. సంప్రll 9490335383, 9440405119, 970699900

AJW-440072

కావలెను
★ జనగామలో బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ & ఇన్సెంటివ్స్ (టూ వీలర్ తప్పనిసరి) సంప్ర : 9703053999 (మేనేజర్)

AJW-427646

సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపర్స్ కావలెను
★ KLS సెక్యూరిటీ సర్వీసేస్ హన్మకొండ, వరంగల్, కాజీపేట, పర్కాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపర్స్, ANM, GNM, లేడి రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర : 9603713936, 9494277862, 9949007023

AJW-440185

WANTED
★ అక్షర చిట్ ఫండ్స్ Pvt. Ltd. భూపాలపల్లి బ్రాంచ్ నందు Asst Business Managers and Marketing Executives కావలెను. Interview Date : 04-01-2018 ఉదయం : 10-00 గం.లకు. సంప్ర : Branch Manager, Cell : 8008801128

AJW-445570

కావలెను
★ అర్జెంటుగా కావలెను. 10th / Inter / Degree / B.Tech ఫెయిలైన యువతీ / యువకులు. చౌరస్తా, హన్మకొండ. సెల్ : 9701827855

AJW-292

PLOT FOR SALE
★ గ్రేటర్ Wgl మున్సిపాల్ పరిధిలో KUDA అప్రువల్ లే అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్ రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర : K.M. Reddy, Cell : 8897731314

AJW-11579

PLOT FOR SALE
★ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్ రోడ్డును ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం, బ్యాంక్ లోన్, Someshwar. Cont : 8106542314

AJW-445517

HOUSE FOR SALE
★ LB నగర్, తిలక్ రోడ్‌లో East Face క్రింద షెట్టర్‌తో గల 2 అంతస్థుల బిల్డింగ్ 35 లక్షలకు అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్రll 9652294336, 7981791312

AJW-445752

DIRECT FINAL YEAR
★ Exams In Next Month 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి, డిప్లొమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D పూర్తి వివరాలకు సంప్ర : DSR Distancts College, Cell : 9346634381

AJW-11577

ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ
★ PGDCA, టైలరింగ్ మరియు కటింగ్ నేర్పబడును. వివరాలకు UCIT Computer Education, Kishanpura, Hanamkonda, Cell : 9966343485. Wesley Public School, Kazipet. Cell : 9849944406

AJW-2803

DISTANCE EDUCATION
★ Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9030577221, 9392919190

KAK - 17-18/16

JOB'S
★ ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో ఎటువంటి జాబ్స్ అయిన చూపించబడును. 100% జాబ్ గ్యారంటీ. సంప్రll 8142487177, 8142487277, 8142489591

AJW-445571

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

HOSPITAL FOR LEASE
★ రఘునాథపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే ప్రక్కన, బస్టాండ్ సమీపంలో గల **శ్రీ రవి హాస్పిటల్,** పరికరాలతో సహా లీజుకు ఇవ్వబడును. సంప్ర : 8555917577, 9440973332.

AJW-440190

TO-LET
★ వరంగల్, హన్మకొండ, కాజీపేట్‌లో మంచి వాస్తు గల ఫ్యామిలి రూమ్స్ చూపించబడును మరియు బ్యాచలర్స్ గర్ల్స్ & బాయ్స్ అందరికి అందుబాటులో లభించును. సంప్రll 8142487177, 8142489592

AJW-445751

బాలాజీ ఫైనాన్స్
★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, G.S.T. లైసెన్స్, పాన్ కార్డ్ చేయబడును. బాలాజి ఫైనాన్స్, వరంగల్. సెల్ : 7993284608, 8522825358

AJW-440139

లోన్స్
★ Govt & Pvt బ్యాంక్‌లో పర్సనల్, మార్టిగేజ్, బిజినెస్ & హోమ్‌లోన్స్ చేయబడును. సిబిల్స్ ప్రాబ్లమ్ ఉన్న చేయబడును. సంప్ర: 7207182367, 7989382686

AJW-445521

GOLD FINANCE
☞ సంప్రll సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442418

GOLD FINANCE
☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

GOLD FINANCE
☞ Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : 96520 89999

AJB-442480

నూతన నటీనటులు కావలెను
★ ఫిబ్రవరి 14th ప్రారంభంకానున్న మా సినిమాలో నటించుటకు నూతన నటీ నటులు కావలెను. స్త్రీ/పుll వయస్సుతో అవసరం లేదు. సంప్రll హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్, సెల్ : 9391587672

AJW-11586

పట్టాదారు పాసుపుస్తకాలు పోయినవి
★ అంబాల శ్రీనివాస్, తండ్రి రామయ్య, గ్రామం వల్భాపూర్, జిల్లా వరంగల్ అర్బన్‌కు చెందిన సర్వేనంబర్ 23/హెచ్, 22/ఈ ,లోని 2.07 ఎకరాలకు సంబంధించిన వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు వల్భాపూర్ నుంచి ఎల్కతుర్తి ఆటో వెల్లుతుండగా మార్గ మధ్యంలో పోయినవి. సంప్రదించాల్సిన ఫోన్ 9492726512

AJW-439866

సినిమాఛాన్స్
★ మా బ్యానర్‌లో నిర్మిస్తున్న వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సంll ఔట్ డోర్-7730864238

AJI-15934

SKIN & SEX SPECIALIST
★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్రll డాll ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-439821

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు
రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

మార్కెట్ ధరలు

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	గరిష్ఠం	కనిష్ఠం	సగటు
ధాన్యం సాంబ	2070	1650	1858
ధాన్యం ఆర్ఎన్ఆర్	2184	1600	2148
ధాన్యం జైశ్రీరాం	2276	1759	2148
ధాన్యం హెచ్ఎంటీ	2148	2148	2148
ధాన్యం(1010)	1465	1465	1465
మొక్కజొన్న	1216	1209	1180
వేరుశనగ	4451	1959	3959
బొబ్బెర్లు	4878	4871	4836
పత్తి	5100	3500	5081

-కేసముద్రం

మానుకోట మార్కెట్ ధరలు..

ఆర్ఎన్ఆర్	2160	1966	2000
సాంబమసూరి	1863	1500	1750
పత్తి	5225	4200	4800
వేరుశనగ	4455	3495	4000

-మహబూబాబాద్ అగ్రికల్చర్



❖ సినిమాలు ❖

వరంగల్

దేవి: గరుడ వేగ
ఎస్-2 సినిమాస్: గరుడవేగ, నెక్స్‌నువ్వే, ఉన్నది ఒకటే జిందగీ, రాజా దిగ్రేట్, రాజు గారి గది-2, ఎంజెల్
వెంకట్రామ: మహానుభావుడు
రాధిక: ఉన్నది ఒకటే జిందగీ
రామ్: రాజా ది గ్రేట్
లక్ష్మణ్: ఎంజెల్
జెమిని స్రీన్-1: రాజు గారి గది-2
జెమిని స్రీన్-2: నెక్స్ నువ్వే
రామకృష్ణ-------

హన్మకొండ

అమృత: రాజా ది గ్రేట్
అశోక: నెక్స్ నువ్వే
శ్రీ విజయ: ఉన్నది ఒకటే జిందగీ
శ్రీదేవి మాల్: రాజా దిగ్రేట్, ఎంజెల్
శ్రీదేవిమాల్: ఉన్నది ఒకటే జిందగీ
శ్రీదేవి మాల్ : గరుడ వేగ, నెక్స్‌నువ్వే

కాజీపేట

భవాని: ఉన్నది ఒకటే జిందగీ
శాంభవి: రాజా ది గ్రేట్

● మహబూబాబాద్

ముకుంద్ : హలో...
లక్ష్మీ : ఎంసీఏ
వెంకట్రామ : ఒక్కక్షణం
శ్రీనివాస : 2కంట్రీస్

మరిపెడ

వెంకటేశ్వర : 2కంట్రీస్
లక్ష్మీ :జూలియట్ లవ్‌ఫర్ ఇడియట్
శాంతి : హలో....

డోర్నకల్

శ్రీలక్ష్మీ : జవాన్

కేసముద్రం

మోహన్ : ఎంసీఏ

తొర్రూరు

అశ్విని : ఒక్క క్షణం
వెంకటేశ్వర : 2 కంట్రీస్
రామకృష్ణ : ఎంసీఏ

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 7, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.




సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సామాజిక దార్శనికురాలు సావిత్రిబాయి పూలే

187వ జయంతి ఉత్సవాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

వడ్డేపల్లి(హన్మకొండ), జనవరి 3 : స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేసిన సామాజిక దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సావిత్రి బాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం(ఎస్‌పీపీఎ్‌సఎస్) సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాలను బుధవారం హన్మకొండ అశోకా కాలనీలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ రంగాలలో సేవల అందించిన 187 మందికి మెమెంటోలు అందించి శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ అంటరానితనం సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పేద ప్రజలను చైతన్యం చేసి దళితవాడలలో విద్యావ్యాప్తికి కృషి చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్, ఎస్‌పీపీఎస్‌ఎస్ గౌరవ సలహాదారు గుండాల కృష్ణ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు విద్యా రంగంలో రాణించాలని అన్నారు. ఎస్‌పీపీఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేపూరి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. ఎస్‌పీపీఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే దంపతులు అణగారిన వర్గాల్లో సామాజిక చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పీపీఎస్‌ఎస్ 4వ వార్షికోత్సవం రాష్ట్ర ప్రతినిధుల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీపీఎస్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర ఉష, బొమ్మ కళాశాల నిర్వాహకుడు బొమ్మ రాజేశ్వర్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి తురికేపల్లి ప్రసాద్, మరికంటి వాసుదాసు, బొందిలి సత్యనారాయణ సింగ్, సిరికొండ రంగరాజు, నరేష్‌సింగ్, వరంగల్ ఉమ్మడి జిల్లాల కోకన్వీనర్ ఎస్‌కే.సర్వర్ పాష, గ్రేటర్ అధ్యక్షుడు ఠాగూర్ నరేష్‌కుమార్ సింగ్, మహ్మద్ రఫీ, అశోక్, ఆర్.కవిత, సాగర్, రామోజు జ్యోతి, కె.రాణి పాల్గొన్నారు.





అవార్డు అందుకుంటున్న ఎంఈవో లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడు సాంబయ్య

విద్యకు అధిక ప్రాధాన్యం

» విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి » ఆరోగ్య పరిశుభ్రత కిట్‌ల పంపిణీలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



విద్యార్థినులకు ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

పర్వతగిరి(వరంగల్‌రూరల్ జిల్లా), జనవరి 3 : గురుకులాల్లో విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. పర్వతగిరి మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులకు బుధవారం ఆరోగ్య పరిశుభ్రత కిట్‌లను అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కడియం మాట్లాడుతూ గురుకులాలు, కేజీబీవీ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని సీఎం కేసీఆర్ తపన పడుతున్నారన్నారు. 296 గురుకులాలకు గాను రాష్ట్రం ఏర్పడ్డాక 544 కొత్త గురుకులాలను అదనంగా ఏర్పాటు చేశారని చెప్పారు. 840 గురుకులాలతో పాటు 475 కేజీబీవీలు, 194 మోడల్ స్కూళ్లలోని 8లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి, విద్య అందిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ మూడు నెలలకొకసారి రూ.300 ఖర్చుతో హెల్త్, హైజీనిక్ కిట్‌ను విద్యార్థినులకు అందజేస్తున్నట్లు తెలిపారు. హెల్త్‌కిట్లకు గాను ఏడాదికి రూ.15కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని హాస్టల్ విద్యార్థులకు ఈ నెల ఒకటి నుంచి కొత్త మెనూ అమలు చేస్తున్నట్లు కడియం తెలిపారు. అనంతరం కొత్తమెనూ ఆవిష్కరించారు.

స్వగ్రామంలో పర్యటన సందర్భంగా కడియం శ్రీహరి కేజీబీవీ విద్యార్థులతో కలివిడిగా మాట్లాడారు. విద్యార్థులు నృత్యాలతో స్వాగతం పలికిన అనంతరం హాస్టల్‌లో మెనూ గురించి ప్రస్తావించారు. పాలు, టిఫిన్, భోజనం, స్నాక్స్, నెయ్యి, యూనిఫాంలు అన్నీ సక్రమంగా ఇస్తున్నారా..? అని ఆరా తీశారు. అనంతరం డైనింగ్ హాల్‌తో పాటు కిచెన్ రూం తనిఖీ చేసి భోజనం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.శ్రీదేవి ప్రహరి గోడకు సోలార్ ఫెన్సింగ్, కలర్ టీవీ, గ్రౌండ్ లెవలింగ్ కావాలని కడియంను కోరగా ఆర్వీఎం ఈఈ రవీందర్‌రావుకు ఆదేశాలు జారీచేశారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యం, అవసరమైన వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. రూరల్ జిల్లా జాయింట్ కలెక్టర్ హరిత మాట్లాడుతూ ప్రస్తుతం కేజీబీవీల్లో పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్జేడీ రాజీవ్, డీఈవో నారాయణరెడ్డి, ఆర్డీవో మహేందర్‌జీ, ఎంపీపీ రంగు రజితకుమార్, జడ్పీటీసీ మాదాసి శైలజ, సర్పంచ్ గోనె విజయలక్ష్మిసంపత్, ఎంపీటీసీ రమేష్, ఏఎంసీ వైస్‌చైర్మన్ జితేందర్‌రెడ్డి, డైరెక్టర్ యుగేందర్‌రావు, ఎంఈవో అజాముద్దీన్, వర్ధన్నపేట ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, నాయకులు రథన్‌రావు, సోమేశ్వర్‌రావు, రాములు, మనోజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ జిల్లా ఇన్‌చార్జి

కలెక్టర్‌గా విధుల్లో చేరిన కర్ణన్

మంజూర్‌నగర్(భూపాలపల్లి), జనవరి 3 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఆర్‌వీ కర్ణన్(ఐఏఎస్) బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కర్ణన్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు పూర్తి అదనపు బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో కర్ణన్ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం చేశారు. అలాగే జయశంకర్ జిల్లాలో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆకునూరి మురళి(ఐఏఎస్) బుధవారం ఉదయం విధుల నుంచి రిలీవ్ అయ్యారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్

కరువు ప్రాంతానికి గోదావరి జలాలు కాంగ్రెస్ ఘనతే

» బొమ్మకూర్ రిజర్వాయర్‌ను సందర్శించిన టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల » అధికారం కోసం కేసీఆర్ కపట ప్రేమ



బొమ్మకూర్ రిజర్వాయర్‌లో పూలు చల్లి పూజలు చేస్తున్న పొన్నాల లక్ష్మయ్య

నర్మెట(జనగామ జిల్లా), జనవరి 3 : పూర్వం భగీరథుడు ఆకాశంలో ఉన్న గంగను కిందికి తీసుకువస్తే... అడుగున ఉన్న గంగను ఆకాశానికి తీసుకువచ్చి అత్యంత ఎత్తైన(1560 అడుగులు) జనగామ, చేర్యాల ప్రాంతాలకు గోదావరి జలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. నర్మెట మండలంలోని బొమ్మకూర్ రిజర్వాయర్‌ను బుధవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ చేర్యాల, జనగామ అత్యంత ఎత్తైన, కరువు ప్రాంతాలని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం 1984-85 మధ్య కాలంలో వరద కాలువలు నిర్మించడానికి పురుషోత్తంరెడ్డి అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుతో చర్చించి వాటి నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. కాకతీయుల తర్వాత ఈప్రాంతానికి గోదావరి జలాలు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. 2009 నుంచి 2012 వరకు నర్మెట మండలంలోని రిజర్వాయర్లను గోదావరి జలాలతో నింపి కాలువల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడున్నర ఏళ్లు దాటుతున్నా ఒక్క కాలువ, ఉప కాలువ నిర్మించి ఎకరానికి నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. దేవుళ్ల పేర్లు చెప్పుకుంటూ అంబేద్కర్, ప్రాణహిత, చేవేళ్ల పేర్లు లేకుండా చేస్తున్నాడన్నారు. అక్కడక్కడ కాలువలు, సొరంగాలు నిర్మిస్తూ ఏదో గొప్ప పనులు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారే తప్ప ప్రజలు, రైతాంగ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.

భావోద్వేగానికి లోనైన పొన్నాల..

బొమ్మకూర్‌రిజర్వాయర్‌లోని గోదావరి జలాల్లో పూజలు చేసిన పొన్నాల ఆ నీటిని నెత్తిన చల్లుకొని తాగి భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టారు. అత్యంత ఎత్తైన ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి జలాలు తీసుకువస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికి ఒక్క కాలువను నిర్మించకుండా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. అలాగే హన్మంతాపురం ఊరు మధ్యలో ఉన్న గడిని పొన్నాల లక్ష్మయ్య సందర్శించారు.

కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ..

పొన్నాల రాకతో మండల కాంగ్రెస్ నాయకులు హన్మంతాపూర్ నుంచి నర్మెట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సూమారు 500 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, కొంపెల్లి రమేష్, జంగిటి అంజయ్య, ప్రజ్ఞాపురం అంజయ్య, కనకయ్య, కల్యాణం మురళి,సారాబు మధు, నాగంఎల్లి శ్రీనివాస్, పరీదుల యాదయ్య, లింగరాజు, ఎదునూరి సత్తయ్య, అశోక్ పాల్గొన్నారు.

శివనగర్ ఏటీఎం నుంచి అధిక డబ్బులు

ఖిలావరంగల్ : వరంగల్ శివనగర్ వద్ద గల ఓ బ్యాంకు ఏటీఎం నుంచి బుధవారం అధికంగా డబ్బులు వచ్చాయని పలువురు చర్చించుకున్నారు. శివనగర్ ఇసుక అడ్డా వద్ద గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏటీఎం నుంచి పలువురికి అధికంగా డబ్బులు వచ్చినట్లు తెలిసింది. ఏటీఎంలో నుంచి రూ.1000 డ్రా చేస్తే రూ.5వేలు, రూ.5వేలకు రూ.25వేలు, రూ.3,500 డ్రా చేస్తే రూ.35వేలు వచ్చాయన్నారు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా తెలిసిన ప్రజలు ఏటీఎంకు అధిక సంఖ్యలో రావడంతో బ్యాంకు సిబ్బంది వచ్చి ఏటీఎంను నిలిపివేశారు. ఇంతకు ముందు బ్యాంకులో అధికంగా డబ్బులు తీసుకున్న వారిని గుర్తించి రికవరీ చేస్తామని అధికారులు తెలిపారు.

గట్టమ్మ వద్ద షాపుల వేలాన్ని వాయిదా వేయాలి

డీపీవోను కోరిన నాయకపోడ్ పూజారులు

ములుగుటౌన్(జయశంకర్ జిల్లా), జనవరి 3 : మొదటి మొక్కుల తల్లిగా పేరొందిన ములుగు సమీపంలోని గట్టమ్మ ఆలయం వద్ద దుకాణాలు ఏర్పాటు చేసేందుకు జాకారం గ్రామపంచాయతీ అధికారులు మంగళవారం వేలంపాటలు నిర్వహించిన నేపథ్యంలో ఆ వేలాన్ని వాయిదా వేయాలని కోరుతూ ఆదివాసీ నాయకపోడ్ పూజారులు, గట్టమ్మ పరిరక్షణ కమిటీ సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళిని జిల్లా కేంద్రంలో బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. ఆదివాసీ నాయకపోడ్‌లు ఈ నెల 24న ఎదురుపిల్ల పండుగ నిర్వహించిన అనంతరం వేలంపాట వేయాలని, ఆదివాసీ, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిందిగా కోరిన విషయంపై స్పందించిన డీపీవో చంద్రమౌళి 1994 చట్టం గ్రామపంచాయతీ నియమ నిబంధనను అనుసరించి తగు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ, జాకారం గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా పూజారులు విలేకరులతో మాట్లాడుతూ తమ సంప్రదాయాలకు ఎవరు విఘాతం కలిగించినా ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రిజర్వు ఫారెస్ట్‌లోని భూములపై ఆదివాసీలకే హక్కులు ఉంటాయని, రెవెన్యూ పరమైన హద్దులు చూపిస్తూ తమ హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. అధికారులు సరైన నిర్ణయం తీసుకొని ఎదురుపిల్ల పండుగ తరువాతే బహిరంగ వేలం వేయించాలని, ప్రస్తుతం జరిగిన వేలాన్ని రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు కొత్త లక్ష్మయ్య, సదయ్య, కూన శివరాం, చిర్ర రాజేందర్, స్వామి, సమ్మయ్య, వెంకటయ్య, వెంకటేష్, రాజేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం



▸ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యమిస్తాం.. ▸ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి





మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి

రెవెన్యూకాలనీ(హన్మకొండ), జనవరి 3: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని ఐఎన్‌టీయూసీ జాతీయఅధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. దేశంలోని 110 రైల్వేస్టేషన్‌లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్ విధానం రద్దు కావడం వల్ల వేలాది మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులు చాలిచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందించాలని సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

327 యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్‌లో అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులు చాలిచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులకు ఆర్టిజన్ కార్మికుల మాదిరిగా వేతనాలు అందించేందుకు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం కృషి చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో ఉన్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తింపు తీసుకురావడంలో 327 యూనియన్ పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించిందని ఆయన గుర్తుచేశారు. ఆ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించిందన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం 327 యూనియన్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.

ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల కష్టాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి స్పెషల్ ఇంక్రిమెంట్ అందించారన్నారు. త్వరలో మెరుగైన పీఆర్‌సీ సైతం ముఖ్యమంత్రి అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగులు కష్టపడి సంస్థను మరింత అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు.

ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఆర్టిజన్ కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్‌లో అగ్రభాగంలో నిలిచిందన్నారు.ఉద్యోగులకు మెరుగైన పీఆర్‌సీని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటిస్తారని పేర్కొన్నారు. అనంతరం సంజీవరెడ్డిని విద్యుత్ ఉద్యోగులు గజమాలతో సన్మానించారు. విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.నర్సింగరావు, బి.వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు రామకృష్ణరావు, ముత్తయ్య, ఎం.దేవేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పల్లా రాజిరెడ్డి, శ్రీనివాసరావు, మహేందర్‌రెడ్డి, అన్ని జిల్లాల ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆటోలో ప్రసవించిన గర్భిణి

చేయూతనందించిన ఆశా వర్కర్లు

జనగామ టౌన్, జనవరి 3 : పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ నిండు గర్భిణి ఆటోలోనే ప్రసవించిన సంఘటన జనగామ జిల్లా నవాబుపేట గ్రామం వద్ద బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... లింగాలఘణపురం మండలం వనపర్తికి చెందిన సుంచు సంధ్య రెండో కాన్పు కోసం భర్త భాషయ్య, కుటుంబసభ్యులు ఆటోలో జనగామ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు అధికం కావడంతో నవాబుపేటకు చెందిన ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు విజయ, మంజుల సహకారంతో పండంటి శిశువుకు జన్మనిచ్చింది. ఆశావర్కర్లు సురక్షితంగా తల్లిబిడ్డలను ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. కాగా, పసికందుకు ప్రసవం సందర్భంగా స్వల్ప గాయాలయ్యాయి.





బాలింతను ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం జన్మించిన పాప

సంక్షిప్త వార్తలు

మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్



హన్మకొండ టౌన్ /స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 3 : రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన ప్రతాప్ 1966లో జన్మించారు. డిగ్రీ వరకు చదువుకున్న ఇతను 15 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడంతో పాటు రాజకీయాల్లో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పదవుల్లో కొనసాగారు. అనంతరం టీఆర్‌ఎస్‌లో చేరి కొనసాగుతున్నారు. ప్రస్తుతం ప్రతాప్ కరుణాపురంలో నివాసం ఉంటున్నారు. నియోజకవర్గంలో కామినేని ఆస్పత్రి సహకారంతో పేదల కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

మైనారిటీ కమిషన్ సభ్యుడిగా కట్టయ్య



కరీమాబాద్ (వరంగల్),జనవరి 3 : రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా వరంగల్ కరీమాబాద్‌కు చెందిన బొమ్మల్ల కట్టయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు మైనారిటీ కమిషన్ సెక్రెటరీ సయ్యద్ ఓమర్ జలీల్ నుంచి బుధవారం నియామక ఉత్తర్వులు అందుకున్నాడు. ఈ సందర్భంగా కట్టయ్య మాట్లాడుతూ మైనారిటీ ప్రజలకు తన శక్తి మేరకు సేవలందిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బుద్దవనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి కట్టయ్య కృతజ్ఞతలు తెలిపాడు.

26వ రోజుకు చేరిన బిల్ట్ కార్మికుల దీక్షలు



సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక జేఏసీ నాయకులు

మంగపేట(జయశంకర్ జిల్లా), జనవరి 3 : మంగపేట మండలం కమలాపూర్‌లోని బిల్ట్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాక్టరీ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో కార్మికులు లెక్కల దేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సాంబయ్య, బండారి శంకరయ్య, రాజు తదితరులు కూర్చోగా పలువురు సంఘీభావం తెలిపారు. అలాగే బిల్ట్ ఫ్యాక్టరీ సమస్యలను తీర్చాలని కార్మిక జేఏసీ జాతీయ నాయకుడు జి.సంజీవరెడ్డిని కార్మిక జేఏసీ నాయకులు హన్మకొండలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. బిల్ట్ ఉన్నత స్థాయి యాజమాన్యంతో చర్చలు జరిపి తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో ఆరు కార్మిక సంఘాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీవీపీ రాజు, వడ్డెబోయిన శ్రీనివాసులు, ఒంగేటి వెంకట్‌రెడ్డి, వడ్లూరి రాంచందర్, మేడ లక్ష్మీనారాయణ, పుసులూరి గణపతిరావు, పప్పు వెంకట్‌రెడ్డి, ఎస్కే ఖుర్బాన్‌అలీ, శర్మ, పాకనాటి వెంకట్‌రెడ్డి, ఇంజమూరి రవిమూర్తి, చాతరాజు చొక్కారావు ఉన్నారు.

తమ సమస్యలు పరిష్కరించాలి..

తమతో ఏళ్ల తరబడి పనులు చేయించుకొని లాభాలు గడించిన బిల్ట్ ఉన్నత స్థాయి యాజమాన్యం విధుల నుంచి తొలగించి తీవ్ర అన్యాయం చేసిందని రోజువారీ కార్మికులు తహసీల్దార్ నాగరాజును బుధవారం కలిసి వేడుకున్నారు. 1994 నుంచి 2000 సంవత్సరం వరకు కార్మికులుగా పనిచేశామని చెప్పారు. అంతేకాక 317 మందికి వేతన ఒప్పందం నడుస్తున్న సమయంలో ఫ్యాక్టరీలో ఉన్నత స్థాయి యాజమాన్యం ఉత్పత్తిని అర్ధాంతరంగా మూసివేసి రోడ్డున పడేసిందని ఆరోపిస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

▸ ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

▸ సహజ మరణంగా చిత్రీకరించే యత్నం

▸ సమావేశంలో వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

కురవి(మహబూబాబాద్ జిల్లా), జనవరి 3 : కురవి మండలం బలపాల శివారు లింగ్యాతండాలో గత డిసెంబర్ 25న దారుణ హత్యకు గురైన బానోత్ రవి హత్య కేసును పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించారు. మొదటి భార్య సునీత ఆమె ప్రియుడు సిరాజ్‌తో కలిసి హత్య చేసిందని గుట్టురట్టు చేశారు. మహబుబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి బుధవారం కురవి పోలీస్‌స్టేషన్‌లో నిందితుల అరెస్టును చూపి వివరాలను వెల్లడించారు. కురవి మండలం బలపాల లింగ్యాతండాకు చెందిన బానోత్ రవికి ఇద్దరు భార్యలు. చిలుకోడు తండాకు చెందిన సునీతను మొదటి వివాహం చేసుకోగా, లింగ్యాతండాకు మరో యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత మూడేళ్లుగా రవి హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌లో ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆ క్రమంలో అదే హోటల్‌లో మాస్టర్‌గా పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన సిరాజ్ అలియాస్ అఖిల్‌తో పరిచయం సునితతో వివాహేతర సంబంధానికి దారితీసింది. వీరి ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు జరుగుతున్నాయని తెలుసుకున్న భర్త రవి సునీతతో గొడవపడి కొడుకును తీసుకుని లింగ్యాతండాకు తిరిగివచ్చాడు. కొన్ని రోజులకు సునిత కుడా వారి స్వగ్రామానికి వచ్చింది. పెద్దమనుషులు రెండు కుటుంబాల మధ్య పంచాయతీ నిర్వహించి రవి, సునీతలను మళ్లీ కలిపి బలపాల లింగ్యాతండాలో కాపురం సాగిస్తున్నారు.

ఊపిరి ఆడకుండా చేసి..

సునీత భర్త రవితో ఉంటున్నప్పటికీ ప్రియుడు సిరాజ్‌తో ఫోన్‌లో సంభాషణలు కొనసాగిస్తుందని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. తాము కలుసుకోవడానికి అడ్డుగా ఉన్న రవిని చంపేందుకు కుట్ర పన్నారు. ఈ క్రమంలో గత డిసెంబర్ 25వ తేదీ రాత్రి భార్య సునీత భర్త రవికి మద్యం బాగా పోసి మత్తులో ఉంచింది. ముందస్తుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం... అర్ధరాత్రి సమయంలో సిరాజ్ హైదరాబాద్ నుంచి కారులో తండాకు వచ్చాడు. రాత్రి 2.30గంటల సమయంలో సిరాజ్‌ను ఇంట్లోకి రమ్మని సునీత ఫోన్ చేసింది. రవి నిద్రిస్తున్న రేకుల కింద ఎవరికీ కనబడకుండా రెండు చెద్దర్లు కట్టింది. నిద్రిస్తున్న రవిని సునీత కదలకుండా పట్టుకోగా సిరాజ్ దిండుతో గాలి ఆడకుండా చేశాడు.

ఈ క్రమంలో రవి గట్టిగా అరవడంతో అతని గొంతు నులిపి చంపేశారు. రవి అరుపుకు చుట్టుపక్కల వారు రాగా, ఏమిలేదని సునీత తిప్పి పంపింది. ముఖంపై గోర్ల గాట్లు, గొంతుపై గాయాలు ఉండటంతో రవి తల్లిదండ్రులు కేసు పెట్టగా, వారం రోజుల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. కేసును త్వరగా ఛేదించిన మహబుబాబాద్ రూరల్ సీఐ ముత్తిలింగయ్యను, ఎస్సై నాగభూషణాన్ని ఎస్పీ అభినందించారు. నిందితులు సునీత, సిరాజ్‌లను రిమాండ్‌కు తరలించారు.



నిందితుల అరెస్టు చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

వడివడిగా.. అడుగులు

» స్వచ్ఛ మహబూబాబాద్ 2018 లక్ష్యంగా కార్యాచరణ

» పట్టణంలో జోన్‌ల విభజన... » 8న పరిశీలనకు రానున్న కేంద్ర బృందం

● మహబూబాబాద్ టౌన్

స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛ మహబూబాబాద్ కోసం మునిసిపాలిటీ సకల శక్తులు ఒడ్డుతోంది. ఇందు కోసం స్వచ్ఛసర్వేక్షన్ నియమావళి అమలు చేయడం ఆరంభమైంది. 2018లో స్వచ్ఛ మహబూబాబాద్‌గా గుర్తింపు తీసుకు వచ్చేందుకు పాలకవర్గం సహకారంతో మునిసిపల్ కమిషనర్ ఇంద్రాసేనారెడ్డి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ నిత్యం సమీక్షలు, పర్యవేక్షణలతో పరుగులు తీయిస్తున్నారు. తాజాగా పాలకమండలి అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పారిశుధ్య చర్యలకు కార్యచరణను రూపొందించింది. పట్టణాన్ని జోన్‌లుగా విభజించి ట్రాక్టర్లు, ఆటోలు, రిక్షాల ద్వారా చెత్తను శుభ్రం చేయిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఉదయం, సాయంత్రం రెండు పూటలా చెత్తను తొలగిస్తున్నారు. ప్రధాన రహదారుల్లోని మురికి కాల్వలు, రోడ్లపై చెత్తను వేస్తే జరిమానాలు కూడా విధించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

జోన్‌లుగా విభజన...

పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టడం కోసం అధికారులు, పాలకమండలి పట్టణాన్ని జోన్‌లుగా విభజించారు. తడిపొడి చెత్తను వేర్వేరుగా చేసి తరలించాలని తీర్మానించారు. పట్టణంలోని పాత, కొత్త బజార్లలో ప్రధాన వీధులను రెండు కమర్షియల్ జోన్‌లుగా విభజించారు. కొత్తబజారులోని కురవిరోడ్డు, రైల్వే అండర్‌బ్రిడ్జి(ఆర్యూబీ) జిల్లా ఆస్పత్రి, మూడు కోట్ల జంక్షన్ నుంచి రామమందిరం వరకు ఒక జోన్, పాతబజారులోని ఇల్లందు రోడ్డు నుంచి రైల్వేస్టేషన్, కేసముద్రం రోడ్డు, నర్సంపేట రోడ్డు, ఇల్లందు బైపాస్ రోడ్డు వరకు మరో జోన్‌గా ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళ్లలో చెత్తను తొలగిస్తున్నారు. మిగిలిన నివాస గృహాల నుంచి 5ట్రాక్టర్లు, మూడు ఆటోలు, 22రిక్షాల ద్వారా చెత్తను సేకరిస్తున్నారు. మొత్తం పారిశుధ్య సిబ్బంది 116 మంది ఉండగా అందులో 84 మంది శానిటేషన్ పనుల్లోనే నిమగ్నమవుతున్నారు. మిగతా 32 మంది వాటర్‌వర్క్స్, స్ట్రీట్‌లైట్ పనులను నిర్వహిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్, ఒక్కో ఆటోకు ఒక్కరి చొప్పున ఇన్‌చార్జీలను నియమించి పనులను పర్యవేక్షిస్తున్నారు. ట్రాక్టర్లు, ఆటోలు పోలేని ఇరుకు వీధుల్లో రిక్షాల ద్వారా చెత్తను తొలగిస్తున్నారు.

వాట్సాప్ గ్రూప్ రూపకల్పన ...

స్వచ్ఛ మానుకోటగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ అధికారులు స్వచ్ఛ వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశారు. మునిసిపల్ పరిధిలో ఎక్కడ చెత్త ఉన్నా ఆ వీధిపేరు ఈ వాట్సాప్‌లో పెడితే అధికారులు వెంటనే స్పందించి శానిటేషన్ సిబ్బందిని అక్కడికి పంపించి చెత్తను తొలగిస్తారు. ఉదయం, సాయంత్రం చెత్తను తొలగిస్తున్న సిబ్బంది పనితీరును ఫొటోల రూపంలో యాప్‌లో పెట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలంతా సహకరించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, కమిషనర్ ఇంద్రసేనారెడ్డి కోరుతున్నారు. పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

8న కేంద్ర బృందం రాక...

స్వచ్ఛభారత్ అమలు తీరుతెన్నుల పరిశీలన కోసం ఏర్పాటైన కేంద్ర బృందం ఈ నెల 8న మహబూబాబాద్ పట్టణ పరిశీలనకు వస్తోంది. ముగ్గురు సభ్యులతో కూడిన ఈ బృందం వంద శాతం బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దే ఓడీఎఫ్ పనులను పరిశీలించడంతో పాటు తడి, పొడి చెత్త తరలింపు ప్రక్రియను కూడా చూస్తుంది. కాగా, ఈ లోగానే పట్టణంలో ఓడీఎఫ్‌తో పాటు పారిశుధ్య పనులను పూర్తిగా గాడిలో పడేసే దిశగా అధికారులు, సిబ్బంది, పాలకవర్గం పాటుపడుతోంది.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు...

పారిశుధ్య నివారణతోపాటు పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ తీర్మానించారు. 50 శాతం మైక్రాన్ల కంటే తక్కువ మందం గల క్యారీ బ్యాగుల వాడకం, విక్రయాలను నిషేధించినట్లు అధికారులు వెల్లడించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అమ్మినా, వాడినా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కమర్షియల్ జోన్లలోని రోడ్లు, సైడ్‌కాల్వలు, పరిసర ప్రాంతాల్లో చెత్తను వేస్తే వారికి రూ.250 నుంచి రూ.500 జరిమానా విధిస్తామన్నారు. ఫ్లెక్సీలను కూడా నిషేధించామని కేవలం క్లాత్‌బ్యానర్స్ మాత్రమే వాడాలని సూచించారు. స్వచ్ఛ మానుకోటపై పారిశుధ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



చెత్త, చెదారం తొలిగించి ముగ్గువేసి అవగాహన కల్పిస్తున్న మెప్మా ప్రతినిధులు

స్వచ్ఛ మానుకోటే లక్ష్యం...

- ఇంద్రసేనారెడ్డి, మునిసిపల్ కమిషనర్



జిల్లాలోని ఏకైక మునిసిపాలిటీ మహబూబాబాద్‌ను స్వచ్ఛ మానుకోటగా తీర్చిదిద్దడమే లక్ష్యం. అందుకు ప్రజల సహకారం అవసరం. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా రిక్షాలు, ఆటోలు, ట్రాక్టర్లలో చెత్తను వేయాలి. మురికి కాల్వలు, రోడ్లపై చెత్తను వేస్తే చర్యలు తప్పవు. కమర్షియల్ జోన్లలో ఉదయం, సాయంత్రం చెత్తను ట్రాక్టర్ల ద్వారా తొలగిస్తున్నాం. ఆటోలు, ట్రాక్టర్లు వెళ్లలేని వీధుల్లో రిక్షాల ద్వారా చెత్తను తొలగిస్తున్నాం. ప్రతీఒక్కరు స్వచ్ఛ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో సమాచారం అందిస్తే చెత్తను తొలగిస్తాం.

జిల్లా అభివృద్ధికి అధికారులు పాటుపడాలి

కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్ టౌన్, జనవరి 3 : జిల్లా అభివృద్ధి కోసం అధికారులు సమష్ఠిగా కృషి చేయాలని కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో భాస్కర్‌రావు, సంఘం జిల్లా అధ్యక్షుడు హరికోట్ల రవి, రఫీ, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ మండల యూనిట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర పెన్షనర్ల డైరీని స్థానిక సంఘ భవనంలో జిల్లా కోశాధికారి ఎంఏ ఖాలీద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షనర్స్ కలిసికట్టుగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ఖాలీద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీవో శ్యాం ప్రసాద్, ఆడిట ర్ వేణుగోపాల్, సంఘం నేతలు కీర్తి స్వామి, మైస నాగయ్య, దిడుగు వెంకటేశ్వర్‌రావు, డోలి సమ్మయ్య, వంగ ఉప్పలయ్య, సోమయ్య, శేషాచారి, బైరి ఉపేందర్, రాములు, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో డీఈవో సత్యప్రియ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సుధాకరాచారి, యాకాంబ్రాచారి, బొడ్డు సుధాకర్, విజయ్‌కుమార్, చంద్రప్రకాష్, శకుంతల, దినేష్‌ఖన్నా, జేఎస్ నారాయణ, ప్రవీన్ పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న ఖాలీద్

వేరుశనగ ధర తగ్గింపుపై రైతుల ఆందోళన

కేసముద్రం, జనవరి 3 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో బుధవారం వేరుశనగకాయ ధరలు తగ్గాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్‌కు 128 మంది రైతులు 2396 బస్తాల వేరుశనగకాయ విక్రయించేందుకు తీసుకువచ్చారు. ఈ-నామ్ విధానంలో రైతులకిచ్చిన లాట్ నెంబర్ల ఆధారంగా ఆరుగురు వ్యాపారులు ఆన్‌లైన్ వేలంలో ధరలను బిడ్డింగ్ వేశారు. మధ్యాహ్నం విన్నర్ లిస్ట్ ప్రకటించగా వేరుశనగకాయ క్వింటాకు గరిష్ఠంగా రూ.4451, కనిష్ఠంగా రూ.1959, సగటున రూ.3959 చొప్పున వ్యాపారులు ఖరీదులు చేశారు. అధిక సరుకును రూ.3950 నుంచి రూ.4వేల మధ్యనే కొనుగోలు చేశారు. దీంతో రైతులు మార్కెట్ సిబ్బంది వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమ పెట్టుబడులు సైతం రావడం లేదని వాపోయారు. తక్కువ మంది వ్యాపారులు వేలంలో పాల్గొని ధరలు తక్కువ చేస్తున్నారని ఆరోపించారు. ఈ-నామ్ విధానంలో పారదర్శకత లేదని, గతంలో తమ కళ్లముందు వేలం పాటలు జరిగేవని, ఇప్పుడంతా కంప్యూటర్ విధానంలో ఏం జరుగుతుం దో తెలియడం లేదన్నారు. ధరలు పెంచి ఖరీదులు చేసేంత వరకు సరుకులు ఎత్తేది లేదని తేల్చి చెప్పడంతో కాంటాలు నిలిచిపోయాయి. మార్కెట్ పాలకమండలి వ్యాపారులను పిలిపించి చర్చలు జరిపింది. కాగా, తేమ శాతం అధికంగా, నాణ్యత లేకపోవడం, దేశీయ మార్కెట్లో ధరలు లేకపోవడం వల్లే తక్కువ ధరలు పెట్టాల్సి వచ్చిందని వ్యాపారులు చెబుతున్నారు. సాయంత్రం అవుతుండడంతో చేసేదేమీ లేక రైతులు అవే ధరలతో తమ సరుకును అమ్ముకున్నారు. సాయంత్రం 5 గంటలకు కాంటాలు ప్రారంభమయ్యాయి.

పత్తికి ధర తగ్గిందని మానుకోటలో

మహబూబాబాద్ అగ్రికల్చర్ : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పత్తికి ధర తగ్గించారని ఆరోపిస్తూ రైతులు కొద్దిసేపు ఆందోళన చేశారు. పత్తికి బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్న సమయంలో ఒక రైతుకు చెందిన పత్తి నాణ్యతగా ఉన్నప్పటికీ రూ.5 వేల ధర మాత్రమే పలికిందని ఆరోపిస్తూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో కొద్దిసేపు పత్తి వేలం పాటలు నిలిచిపోయాయి. అనంతరం తిరిగి వేలం పాటలు నిర్వహించడం, పత్తికి ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

విద్యారంగంలో మానుకోటను అగ్రస్థానంలో నిలపాలి

- డీఈవో సత్యప్రియ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 3 : జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిపేవిధంగా పాఠశాల యాజమాన్యాలు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. సత్యప్రియ అన్నారు. జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)నాయకులు డీఈవో, ఏడీలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడు తూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆరుద్ర పరమాత్మాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి మల్లయ్య నాయకులు ఖాలీద్‌పాషా, వెంకటేశ్వర్లు, అజీమ్, వెంకట్‌రెడ్డి, సోమిజార్జి, ఇబ్రహీం పాల్గొన్నారు.



డీఈవో సత్యప్రియకు బొకేను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ట్రస్మా నాయకులు

విద్యార్థులు ప్రతిభా పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

» మైనారిటీ సంఘం జిల్లా ఇన్‌చార్జి ఎమ్డీ. ఖాజాపాషా

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 3 : జిల్లాలోని పదో తరగతి చదువుతున్న ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందేందుకు నిర్వహించే ప్రతిభాపరీక్షకు ఈ నెల 22 వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సంఘం జిల్లా ఇన్‌చార్జి ఎమ్డీ. ఖాజాపాషా బుధవారం తెలిపారు. హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశం పొందేందు కు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ఆబ్జెక్టివ్ టైప్ పరీక్ష నిర్వహి స్తామన్నారు. మార్చిలో పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే బాలుర విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 4న పట్టణంలోని వర్సటైల్ హైస్కూల్‌లో పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు 7702459828 నంబర్‌లో సంప్రదించాలన్నారు.







మేడారం జాతరకు ప్రత్యేకాధికారి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి బదిలీ నేపథ్యంలో మేడారం మహా జాతరను పర్యవేక్షించే పెద్దదిక్కు కరువైంది. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై రాష్ట్ర సర్కారు దృష్టిసారించింది. ప్రస్తుతం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సేవలందిస్తున్న అమయ్‌కుమార్‌కు కేంద్రం నుంచి కన్‌ఫర్డ్ ఐఏఎస్ హోదా దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ దిశగా ఉత్తర్వులు వెలువడితే ఆయనకు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి దక్కొచ్చని సమాచారం. ఇది జరగని పక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మేడారం జాతరను పర్యవేక్షించిన అనుభవమున్న ఐఏఎస్‌లను స్పెషల్ ఆఫీసర్లుగా అపాయింట్ చేయొచ్చని ఊహాగానాలు వెలువడుతున్నాయి. వారం లోగా ఈవిషయమైన స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి..

రెండు,మూడు రోజుల్లో..



ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన పది మంది అధికారులను కన్‌ఫర్డ్ ఐఏఎస్‌లుగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. రెండు, మూడు రోజుల్లో వీటికి ఆమోదం దక్కనుంది. ఈ జాబితాలో అమయ్‌కుమార్ పేరు కూడా ఉంది. కన్‌ఫర్డ్ ఐఏఎస్‌గా అమయ్‌కు గుర్తింపు దక్కితే ఆయనను జయశంకర్ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి కల్పించడానికి మార్గం సుగమం కానుంది.

❑ ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

- కలెక్టర్‌గా పదోన్నతి వస్తే జేసీ అమయ్‌కే చాన్స్
- గత అనుభవమున్న అధికారుల పేర్లనూ పరిశీలిస్తున్న ప్రభుత్వం
- వారంలో ఉత్తర్వులు వెలువడే అవకాశం
- రాజకీయ ఒత్తిళ్లకు దూరంగా నిర్ణయాలు

ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే మేడారం మహాజాతరకు కోటిమందికిపైగా భక్తులు తరలిరానున్నారు. ఇందుకు ప్రభుత్వం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ తరుణంలో కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకునూరి మురళి బదిలీ కావడంతో.. ఆ లోటును భర్తీచేసే దిశగా సర్కారు అడుగులేస్తోంది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆకునూరి మురళి వైఖరితో ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో జాతర నాటికి మరిన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలుండొచ్చని ప్రభుత్వ వర్గాలు భావించినట్లు తెలుస్తోంది. అందుకే మురళిని బదిలీ చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకవేళ కన్‌ఫర్డ్ ఐఏఎస్‌గా ప్రస్తుత జేసీ అమయ్‌కు అవకాశం దక్కితే ఆయనకు కలెక్టర్‌గా పదోన్నతినిచ్చి జాతరదాకా సేవలు వినియోగించుకోవాలని భావిస్తున్నారు. అలా జరగకుంటే కొత్తగా స్పెషలాఫీసర్ నియామకానికి గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లుగా వ్యవహరించిన ముగ్గురు అధికారుల పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ జాబితాలో ప్రస్తుతం వైద్యారోగ్య శాఖ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న వాకాటి కరుణ, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మహేష్‌దత్‌ఎక్కా, విద్యాశాఖ డైరెక్టర్ జి. కిషన్ పేర్లున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత జేసీ అమయ్ 2016లో ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవోగా జాతరలో అప్పటి కలెక్టర్ వాకాటి కరుణతో కలిసి పనిచేశారు. కాగా, వాకాటి కరుణను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించే అవకాశాలే అధికంగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

మురళి బదిలీ వెనుక..

కలెక్టర్ ఆకునూరి మురళి బదిలీ వెనుక ఏం జరిగిందనే చర్చ ఆసక్తికరంగా మారింది. మేడారం జాతర పనుల్లో నిమగ్నమైన కలెక్టర్‌ను బదిలీచేస్తారని ఎవరు కూడా ఊహించుకోలేదు. ఎప్పుడైనా జాతర ముగిసిన రెండు మూడు నెలల్లో కలెక్టర్లపైన బదిలీ వేటు పడటం, గతకొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. కానీ జాతర ముందే కలెక్టర్‌ను బదిలీ చేసి కొత్త సంప్రదాయానికిప్రభుత్వం నెలకొల్పింది. కాగా, మురళి బదిలీ వెనుక అనేక కోణాలను ప్రభుత్వం పరిశీలించినట్లుగా తెలుస్తుంది. వ్యక్తిగతంగాను.. ప్రజల్లోనూ. చురుకుగా తిరిగే వ్యక్తిగాను కలెక్టర్‌కు పేరుంది. అయితే అప్పుడప్పుడు తాను చేస్తున్న కొన్ని వ్యాఖ్యలు వివాదస్పదంగా మారడం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. అంతే కాకుండా కొన్ని వ్యక్తిగత అంశాలను కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని మురళిని హైదరాబాద్ బదిలీ చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. మొత్తంగా మేడారంజాతర చుట్టే బదిలీల అంశం తిరుగుతుండటంతో ప్రభుత్వం కూడా ఈ అంశానికి చెక్ పెట్టేందుకు కసరత్తు చేస్తోంది.



మేడారంలో ఆర్టీసీ అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్ఎం సూర్యకిరణ్

4200 బస్సులు.. 1100 మంది సిబ్బంది

- జాతరలో సేవలకు సిద్ధం
- ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ సూర్యకిరణ్

మేడారం, జనవరి 03 : తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ సూర్యకిరణ్ తెలిపారు. బుధవారం ఆయన మేడారంలో అధికారులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ జాతర సందర్భంగా 4,200 బస్సులను నడుపుతామన్నారు. రద్దీకి అనుగుణంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి తెస్తామన్నారు. మహారాష్ట్ర, సిరోంచ ప్రాంతాల నుంచి 50 బస్సులను అదనంగా నడిపించనున్నట్లు వెల్లడించారు. భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడానికి 1100 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ అర్బన్, రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఆర్టీసీ డీఎంలు, 150 మంది సిబ్బంది ఉన్నారు.

చల్లని తల్లుల సన్నిధిలో భక్తజనం

మేడారం, జనవరి 03 : తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మలను బుధవారం భక్తులు దర్శించుకున్నారు. జంపన్న వాగులో స్నానాలు చేసి తల్లుల గద్దెల వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు కోళ్లు, మేకలు, గొర్రెలను నైవేద్యంగా సమర్పించి, పరిసరాల్లో వంటావార్పు చేసుకున్నారు.



సమ్మక్క తల్లిని దర్శించుకుంటున్న భక్తులు



వనదేవతల గద్దెల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ భాస్కరన్

300 సీసీ కెమెరాలతో పహారా


పోలీసుశాఖ ఆధ్వర్యంలో మేడారంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఆర్.భాస్కరన్

మేడారం, జనవరి 03 : జాతరను పురస్కరించుకొని మేడారంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆర్.భాస్కరన్ బుధవారం పరిశీలించారు. అంతకుముందు ఆయన పోలీస్‌క్యాంప్‌లు, క్యూలైన్ల పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మేడారం పరిసరాల్లో 300 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. క్యూలైన్లలో భక్తులు బారులుతీరిన సందర్భంగా తొక్కిసలాట జరుగకుండా నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ఈవిషయమై సిబ్బందికి ఇప్పటికే సూచనలు ఇచ్చామన్నారు. అనంతరం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయన వెంట ములుగు డీఎస్పీ రాఘవేంద్రరెడ్డి, పస్రా సీఐ బాలాజీ, తాడ్వాయి ఎస్సై కరుణాకర్‌రావు, సిబ్బంది ఉన్నారు.

ప్రతికూల అంశాలివీ..

ఇటీవల కలెక్టర్ల బదిలీల్లో భాగంగా పొరుగునే ఉన్న యాదాద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్‌కు జనగామ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇది కూడా త్వరలో వెలువడనున్న జిల్లా రద్దు నిర్ణయంలో ఒక భాగమై ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజ కవర్గంలోని జఫర్‌గఢ్, ఆలేరు మండలం నుంచి గుండాల జనగామ జిల్లాకు చేరాయి. ఈ మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఇప్పటికీ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా రద్దు దిశగా సర్కారు యోచనకు ఇది కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. రాష్ట్రపతి ఆమోదం లేకుండా 31 జిల్లాలను ప్రకటించడంపై ఇటీవల హైకోర్టు అక్షేపణ తెలపడంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 19కి కుదిస్తారంటూ సోషల్‌మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో ప్రభావిత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పుకార్లు నమ్మొద్దు



జనగామ జిల్లా రద్దవుతుందని జరుగుతున్న ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదు. రద్దు ఆలోచనే ప్రభుత్వానికి లేదు. కొంత మంది స్వప్రయోజనాల కోసం దానిపై ప్రచారం చేస్తున్నారు. ఆందోళనకు గురికావద్దు.

- ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్యే

అదే జరిగితే.. ఊరుకోం



త్యాగాల పునాదులతో ఏర్పడిన జనగామ జిల్లా రద్దవుతుందని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు. ఒకవేళ ప్రభుత్వానికి అలాంటి ఆలోచన ఉంటే జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో మరోసారి ఉద్యమానికి సిద్ధం కాక తప్పదు. జిల్లా రద్దు ప్రచారాన్ని జేఏసీ తీవ్రంగా ఖండిస్తోంది.

- ఆరుట్ల దశమంతరెడ్డి, జనగామ జిల్లా సాధన జేఏసీ చైర్మన్

కొన్ని కొత్త జిల్లాల రద్దుకు సర్కారు యోచిస్తోందా?
ఆ జాబితాలో జనగామ ఉందా?
వరంగల్ రూరల్ జిల్లాను రద్దు చేసి వరంగల్ అర్బన్ జిల్లాలో విలీనం చేయనున్నారా?

ఇలా సవాలక్ష సందేహాలు ఆయా కొత్త జిల్లావాసుల మదిలో రేకెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన కలెక్టర్ల బదిలీ ప్రక్రియతో ప్రజానీకం ఈ కోణంలో ఆలోచించడం ప్రారంభించారని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ తమ జిల్లాలను రద్దుచేసినా.. పొరుగు జిల్లాల్లో విలీనం చేసినా ఊరుకునేది లేదని ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి..

జనగామ జిల్లా
ఔట్.. Or డౌట్..



- రద్దుపై సోషల్ మీడియాలో విభిన్న కోణాల్లో ప్రచారం
- అనితారామచంద్రన్‌కు ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలిచ్చింది అందుకేనంటూ విశ్లేషణలు
- సానుకూల, ప్రతికూల అంశాలపై లెక్కలు వేసుకుంటున్న వైనం

▢ జనగామ, ఆంధ్రజ్యోతి

రాష్ట్రంలోని పది జిల్లాలు.. 31 జిల్లాలుగా ఏర్పాటయ్యాయి. పాలనా అవసరాల రీత్యా వాటిలో కొన్నింటిని రద్దు చేయడానికి ప్రభుత్వం యోచిస్తోందని వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.. ఈ నిర్ణయంతో ప్రభావితం కానున్న జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఇప్పటికే సీఎం కేసీఆర్ చర్చించారనే ప్రచారమూ ఊపందుకుంది. రద్దయ్యే జిల్లాల జాబితాలో జనగామ, వరంగల్ రూరల్‌లతో పాటు నిర్మల్, పెద్దపల్లి, మేడ్చల్ ఉన్నట్లు అంచనాలు వేస్తూ ఫేస్‌బుక్‌లలో పోస్టులు షేర్ అవుతున్నాయి.. ఈక్రమంలోనే వరంగల్ రూరల్‌ను రద్దు చేసి అర్బన్ జిల్లాలో విలీనం చేసే ఉద్దేశంతోనే రూరల్ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను అక్కడి నుంచి బదిలీ చేశారని విశ్లేషిస్తున్నవారూ ఉన్నారు.

అవాంతరాలను అధిగమించి.. జిల్లా సాధించి..

ఈనేపథ్యంలో కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా చోటుచేసుకున్న ఆసక్తికర పరిణామాలను ఒక్కసారి అవలోకం చేసుకోవాల్సిందే. జిల్లాల పునర్విభజన జాబితాలో 11వ జిల్లాగా జనగామను ప్రకటిస్తారని సాక్షాత్తూ అధికార పార్టీ నేతలంతా ప్రచారం చేశారు. తీరా సమయానికి జాబితాలో జనగామ జిల్లా పేరు కనిపించలేదు. ఆ స్థానంలో వరంగల్ రూరల్ జిల్లాను తెరపైకి తెచ్చారు. అంతేకాకుండా జనగామను యాదాద్రి - భువనగిరి జిల్లాలో విలీనం చేస్తారని భావించారు. ఈవిషయం తెలుసుకున్న జనగామ ప్రజానీకం పెద్దఎత్తున ఉద్యమాలు చేసిన విషయం విదితమే. జనగామ డివిజన్‌లోని చేర్యాల, మద్దూర్ మండలాలను సిద్దిపేట జిల్లాలో విలీనం చేయడంతో జనగామ జిల్లా ఏర్పాటుకు అవసరమైన మండలాలు లేవు. దీంతో ఆలేరు మండలాన్ని జనగామ జిల్లాలో విలీనం చేస్తారని అనుకున్నారు. కానీ అక్కడి ప్రజలు, నాయకులు అంగీకరించకపోవడంతో ఇక జనగామ జిల్లా ఏర్పాటు కాదనుకున్నారు. సకలజనుల నిరసనలు, ఆందోళనలతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. 31వ జిల్లాగా జనగామను ప్రకటించారు. ఆలేరు మండలంలోని గుండాల, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని జఫర్‌గఢ్‌లను జనగామ జిల్లాలో విలీనం చేశారు. కొత్తగా తరిగొప్పుల, చిలుపూరు మండలాలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 13 మండలాలతో జనగామ జిల్లాను ప్రకటించారు.

అసత్య ప్రచారం..

మరోవైపు జనగామ జిల్లాగా ఆవిర్భవించిన నాటి నుంచి పాలన సవ్యంగా సాగుతోంది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ నిర్మాణానికిగానూ దేవాదాయ శాఖకు చెందిన 20 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇప్పటికే కొనుగోలు చేయించింది. నిరానినిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జరుగుతున్నదంతా అసత్య ప్రచారమేనని ప్రజాప్రతినిధులు ఖండిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో..

- 962: ఉపాధి హామీ పథకం అమలవుతున్న గ్రామాలు
- 7,08,110 : జాబ్‌కార్డులు కలిగినవారు
- 50,047 : శ్రమశక్తి సంఘాలు

ఇనుమడించనున్న శ్రమశక్తి



- సంఘాల్లో పేర్లు నమోదు చేసుకొని ఉపాధి పనులకు రానివారి పేర్ల తొలగింపు
- ఒక కుటుంబం.. ఒకే సంఘంలో సభ్యత్వం కలిగి ఉండేలా చర్యలు
- 40కి పెరగనున్న సభ్యుల సంఖ్య
- నెలాఖరుకల్లా శ్రమశక్తి సంఘాల పునఃవ్యవస్థీకరణ పూర్తి

▢ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

'శ్రమశక్తి' ఇనుమడించనుంది.. ఈ సంఘాల సభ్యుల సంఖ్య 40కి పెరగనుంది. ఇకపై మేటీలుగా మహిళలకు అవకాశం కల్పించనున్నారు. ఉపాధిహామీ పనులకు రాని వారి పేర్ల తొలగింపుపై దృష్టిసారించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శక సూత్రాల ప్రకారం శ్రమశక్తి సంఘాల పునర్విభజన ప్రక్రియ నెలాఖరుకల్లా పూర్తవనుంది. ఇప్పటికే పునర్విభజన పూర్తిచేసుకున్న సంఘాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పనులు చేయిస్తున్న శ్రమశక్తి సంఘాల్లో కొన్ని లోటుపాట్లు ఉండటంతో ఆశించిన ఫలితం సిద్ధించడం లేదు. వీటిని బలోపేతం చేస్తే తప్పా ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలుకాదని సర్కారు యోచిస్తోంది. అందుకే ఆ సంఘాల పునః వ్యవస్థీకరణ చేపట్టింది.

కొత్తలో ఉత్సాహం..
తర్వాత నైరాశ్యం..

ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టడంలో శ్రమ శక్తి సంఘాల పాత్ర కీలకమైంది. శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేసిన కొత్తలో చాలా మంది ఉత్సాహంగా సభ్యులుగా చేరారు. జాబ్‌కార్డులు తీసుకున్నారు. మొదట్లో బాగానే వచ్చిన తర్వాత కాలంలో వారి రాక తగ్గింది ప్రస్తుతం పనులు చేయడానికి కొంత మంది కూలీలు రావడం లేదు. వారి పేర్లన్నీ తొలగించనున్నారు. దీంతో కూలీలు చెల్లించే క్రమంలో ఉన్న ఇబ్బందులు తొలగిపోనున్నాయి. పేర్లు నమోదు చేసుకొని 2014 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు పనులు చేయడానికి ముందుకు రాని శ్రమశక్తి సంఘాలను రద్దు చేయనున్నారు.

సభ్యులందరి ఆమోదంతోనే మార్పులు చేర్పులు

ప్రస్తుతం శ్రమశక్తి సంఘంలో సభ్యులు 20 మంది వరకే ఉన్నారు. వీరి సంఖ్యను 40కి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేసే సంఘాల్లో ఇక నుంచి గరిష్ఠంగా 20 నుంచి 40 మంది సభ్యులు ఉండేట్లు చూస్తారు. శ్రమ శక్తి సంఘంలో మార్పులు చేర్పులు చేయడానికి సంఘంలోని సభ్యులందరి ఆమోదం తప్పని సరిగా ఉండాలి.

ఒక వేళ ఎవరైనా సభ్యుడి అనుమతి లేకుండా మార్పులు, చేర్పులు జరిగినట్లు రుజువైతే సంబంధిత క్షేత్ర సహాయకుడు (ఎఫ్ఏ), శ్రమమిత్ర(మేట్)లదే బాధ్యత. ఇందులో అవకతవకలు పాల్పడితే చర్యలు తప్పవని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. సభ్యులు మార్పులు, చేర్పులకు సంబంధించి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను మండల కేంద్రాలకు పంపిణీ చేయడం గమనార్హం.

ఒకే సంఘంలో..

కుటుంబంలోని భార్యా భర్తలు, అన్నా చెల్లెళ్లతో పాటుగా కుటుంబ సభ్యులంతా ఇక నుంచి ఒక సంఘంలోనే నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఒక్కొక్కరు ఒక్కో సంఘంలో సభ్యులుగా ఉండడంతో కూలీల గిట్టుబాటులో తేడాలు వచ్చేవి. పని చేసేవారంతా ఒక కుటుంబ సభ్యులై ఉండి ఒక సంఘంలో ఉంటే పనుల కేటాయింపు, కూలీ చెల్లింపు, హాజరు నమోదు, పే ఆర్డర్ల రూపకల్పనకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

మేటీలుగా మహిళలు..

ఇన్నాళ్లు పురుషులు మాత్రమే మేట్లుగా పని చేయగా తాజా ప్రభుత్వం మహిళలకు అవకాశం కల్పించింది. ఈ కొత్త విధానంలో క్రమం తప్పకుండా ఉపాధి పనులకు వెళ్ళే కూలీల్లో 50 శాతం మహిళలకు మేటీలుగా వ్యవహరించేందుకు అవకాశం కల్పిస్తారు. కొత్తగా ఏర్పాటయ్యే సంఘాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరుల్లో ఏ వర్గానికి చెందిన సభ్యుల్లో 50 శాతానికిపైగా ఉంటే వారినే మేటీలుగా ఎంపిక చేస్తారు. ఇది వరకు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీల్లో తేలిన మేటీల జాబ్ కార్డులను రద్దు చేయనున్నారు. ప్రతీ 20 మంది సభ్యులు ఉన్న ఒక శ్రమశక్తి సంఘానికి మేటీని నియమిస్తారు.


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution. Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత


శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!




రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▸..............
2. NDGAIH ▸..............
3. AKTIL ▸..............
4. HAGKLOE ▸..............
5. AADZ ▸..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



ఊరూరా సావిత్రిబాయీ ఫూలే జయంతి



బయ్యారంలో సావిత్రిబాయీ ఫూలే జయంతి



నాగేశ్వరావుకు సావిత్రిబాయీ పూలే అవార్డు అందజేస్తున్న దృశ్యం

బయ్యారం, డిసెంబర్3 : సమాజంలోని రుగ్మతులను, అడ్డంకులను అధిగమించిన ధిశాలి సావిత్రిబాయి పూలే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండా రాజన్న, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డిలు అన్నారు. సావిత్రిబాయీ పూలే జయంతి కార్యక్రమాన్ని బుధవారం బయ్యారంలో టీఆర్ఎస్, సీపీఎం నేతలు వేర్వేరుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలనుద్దేశించి వారు మాట్లాడుతూ స్త్రీల విద్యావాప్తికి ఎనలేని కృషి చేశారన్నారు. మహిళ హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినధించింది సావిత్రిబాయి ఫూలేనన్నారు. నేటితరం ప్రతి మహిళ సావిత్రిబాయి పూలే ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో టీఆర్ఎస్, సీపీఎం నాయకులు జయశ్రీ, వెంకన్న, చంటి, గోపాల్, మారయ్య, మంగీలాల్, సమ్మక్క, రాజు, మాధవి, శ్రీనివాస్, వినోద్, వెంకటమ్మ పాల్గొన్నారు.

● **కురవి, జనవరి3 :** సావిత్రిబాయీ పూలే స్త్రీలపై జరిగే అసమానతలపై పోరాడిందని, మహిళల్లో చైతన్యం తీసుకువచ్చిందని కురవి ఎంపీపీ బజ్జూరి ఉమ, ఎండీవో సుశీల వసంత అన్నారు. సావిత్రిబాయీ పూలే 187వ జయంతిని పురస్కరించుకుని కురవి మండలం నేరడ కస్తూర్బా విద్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీడీవో, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, సరస్వతిలను సన్మానించారు. కార్యక్రమంలో సుశీలవసంత, యూటీఎఫ్ నాయకులు జి.బాలునాయక్, యాఖుబ్, ఎం.ప్రవీన్‌కుమార్, స్వప్న, కె.శంకర్ పాల్గొన్నారు.

● **డోర్నకల్, జనవరి3:** డోర్నకల్ సుభాష్‌వీధిలో భారతీయ బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం, కుల సంఘాలు, సీపీఎం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ జిల్లా కార్యదర్శి చిలకబత్తిని మాణిక్యరాజు, ఇట్టమల్ల రవికుమార్, మంగు రాజ్‌కుమార్, జర్పుల శరత్, పెంటిక వెంకట్రాములు, దాసరి మల్లేశం, జేవీఆర్, మాదవరావు, రామ్మోహన్, ఆవారి శ్రీనివాస్ రాంచంద్రయ్య పాల్గొన్నారు.

● **గార్ల, జనవరి 3 :** మనిషిని మనిషిగా చూడలేని మనువాదానికి మరణ శాసనం రాసిన మొట్ట మొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి జే విశ్వ అన్నారు. బుధవారం గార్లలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, ఐద్వా, టీ-మాస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. అదే విధంగా ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌లో సావిత్రిబాయీ చిత్రపటానికి పూలమాలేసి నివాలర్పించారు. టీ-మాస్ ఆధ్వర్యంలో పినిరెడ్డిగూడెంలో సావిత్రిబాయి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో టీవీవీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గోళ్ల శ్రీనివాస్‌యాదవ్, గిన్నారపు మురళి, ఎల్లంకి రాము, వజ్రం నాగేశ్వరావు, ఐద్వా నాయకులు టి రమా, కె సుజాత, శోభ, టీ-మాస్ రాష్ట్ర నాయకులు వి రాములు, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, పద్మ, బుజ్జి నర్సింహరావు, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

వజ్రం నాగేశ్వరరావుకు సావిత్రిబాయి పూలే అవార్డు : సావిత్రిబాయీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఇస్తున్న అవార్డును ఈ ఏడాది గార్ల మండలానికి చెందిన ఉపాధ్యాయుడు వజ్రం నాగేశ్వరరావు అందుకున్నారు. వరంగల్ జిల్లా హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయీ పూలే జయంతి వేడుకల్లో ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పూలే సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

'సామాజిక న్యాయంకోసం పోరాడుదాం'

కురవి, జనవరి 3: సామాజిక న్యాయం కోసం టీమాస్ ఆధ్వర్యంలో పోరాడుదామని మండల నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. కురవి మండలం ఉప్పరిగూడెం గ్రామంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీమాస్ గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా చిత్రం రవి, చైర్మన్‌గా కొప్పెర రామన్న, సభ్యులుగా నాగటి శ్రీను, రాంబాబు, పి.వీరన్న, అయోద్య, పాపయ్య, ఎల్. వెంకటేశ్వర్లు, వేణు, వెంకన్న, సరస్వతి పాల్గొన్నారు.

'అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లాలి'

డోర్నకల్, జనవరి3: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్దత కల్పించేందకు అఖిలపక్షాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. డోర్నకల్ గాంధీ సెంటర్‌లో ఎస్సీ వర్గీకరణ కోసం ఆ సంఘం చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. తేలురి శ్రీనివాస్, చింతల గట్టయ్య, పల్లెల గోపి, వంగ శ్రీను, కనకం గోపి, చింతల వెంకట్, వీరదాసు లచ్చయ్య కూర్చున్నారు. సీపీఎం నాయకులు బొమ్మన అశోక్‌కుమార్, శెట్టి వెంకన్న, దాసరి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు తలారి రవికాంత్, దోమల లక్ష్మణ్, టీడీపీ నాయకుడు గాజుల వేణు, మద్దతు ప్రకటించారు.

'ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

కురవి, జనవరి 3: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత యువజన కార్యకర్తలపై ఉందని టీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు డీఎస్.రవిచంద్ర అన్నారు. కురవి మండలం నల్లెలలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తుందని, ఈ పథకాలను లబ్దిదారులకు చేరేలా గ్రామాల్లో కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ రాజునాయక్, తోట లాలయ్య, కొణతం విజయ్, ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సరోజ, ఎంపీటీసీ సంజీవ, అంబటి శ్రీనివాస్, నిమ్మనగంటి కృష్ణ, ఎడ్ల వెంకన్న పాల్గొన్నారు.

దళితులపై దాడులను నిరసిస్తూ కేవీపీఎస్ రాస్తారోకో



గార్లలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

గార్ల, జనవరి 3 : పూణే రాష్ట్రంలో దళితులపై దాడులు జరిపిన వారిని శిక్షిచాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో గంటసేపు రోడ్డుపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకుడు చింతా ఎల్లయ్య మాట్లాడుతూ తమ హక్కుల సాధన కొరకు పూణేలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న దళితుపై మరాఠీలు దాడులు చేయడం అమానుషమన్నారు. బీజేపీ అండ దండలతో దళితులపై జరుగుతున్న దాడులను ప్రజలు , ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు కె శ్రీనివాస్, వీపీ వెంకటేశ్వర్లు, వీరస్వామి, రవీందర్, వేణు, దుర్గయ్య, గిరి, శ్రీను, లెనిన్, సాయి కుమార్, పాల్గొన్నారు.

నూకల రవికి జాతీయస్థాయి ఫెలోషిప్



కురవి, జనవరి3 : కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన నూకల అనిల్‌కు జాతీయ స్థాయి ఫెలోషిప్ (యూజీసీ ఎన్ఈటీ) లభించింది. ఉస్మానియాలో ఎంఎ, బీఈడీ చదివిన అనిల్ ఎన్ఈటీలో పీహెచ్‌డీ పరిశోధనకు ఎంపికయ్యారు. ఐదేళ్లపాటు సాగే ఈ పీహెచ్‌డీ పరిశోధనకు యూజీసీ అనిల్‌కు నెలకు రూ.32వేల ఫెలోషిప్ ఇస్తుంది. జాతీయ ఫెలోషిప్‌కు ఎంపికైన అనిల్‌ను టీఆర్ఎస్ నాయకులు తోట లాలయ్య, గుగులోత్ రవినాయక్, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, మల్లెపాక మధు, మడూరి యాకయ్య, కాంతయ్య, అక్బర్, కొండయ్య కృష్ణారెడ్డి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

కురవి, జనవరి 3 : కురవి శివారులో ఆటో బోల్తాపడిన సంఘటనలో లింగ్యాతండాకు చెందిన ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మిషన్ భగీరథ పనులు రోడ్డు పక్కన జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎక్సాకావేటర్ రోడ్డుపైకి రావడంతో దానిని తప్పించబోయిన ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఆటోలో ఉన్న బానోత్ దస్రు, బానోత్ కిషన్, బానోత్ బీక్యాలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

మూడు జిల్లాల క్రీడలు ప్రారంభం

గార్ల, జనవరి 3 : క్రీడల ద్వార యువత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటాలని ఎస్సై సీహెచ్ వంశీధర్ అన్నారు. మండల పరిధిలోని సీతంపేటలో బుధవారం మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను తెల్లటి పావురాన్ని ఎగురవేసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సీతంపేట సర్పంచ్ బి లావణ్య, ఎంపీటీసీ ఉమా, బి శ్రీను, మాన్‌సింగ్, మురళి, షంషాద్ బేగం, వీర్యానాయక్, బిక్కు, హెచ్ఎం జి మల్లేషం, కె నర్సయ్య పాల్గొన్నారు.

ఆదివాసీ టీచర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తగూడలో ఆట క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో సత్యప్రియ

కొత్తగూడ, జనవరి3: ఆదివాసీ సంక్షేమ పరిషత్ అనుబంధ ఉపాధ్యాయ సంఘం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను డీఈవో సత్యప్రియ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సువర్ణపాక పాపరావు, జిల్లా అధ్యక్షుడు మూతి బద్రి, ప్రధాన కార్యదర్శి ధనసరి పాపయ్య, మండల అధ్యక్షుడు భూర్క రాకేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఈసం విజయ్, ఈసం సురేందర్, బిజ్జ సుదర్శన్, సూర్యనారాయణ, సంపత్‌రావు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని భవన నిర్మాణ కార్మికుల సమ్మె



గార్లలో ఆందోళన చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

గార్ల, జనవరి 3 : కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తు భవన నిర్మాణ కార్మికులు బుధవారం గార్లలో సమ్మెకు దిగారు. డిమాండ్ల సాధన కోరుతూ స్థానిక నెహ్రూ సెంటర్‌లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.గిరి ప్రసాద్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాల్లో భాగంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణాలను అదే విధంగా ప్రభుత్వ భవన నిర్మాణాలను భవన నిర్మాణ కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ యజమానులు తాపీ కూలీలకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు వర్తించే అన్ని రకాల సౌకర్యాలను తాపీ కూలీలకు కల్పించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి నాగరాజు, కె ఉపేందర్, వెంకన్న, ఎద్దు నగేష్, మల్లేష్, రాంబాబు, శంకర్, ఎల్లయ్య, కోటేష్ పాల్గొన్నారు.

నేడు మానుకోటకు రామానుజ దేవనాద జీయర్‌స్వామి రాక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 3 : జిల్లాలో శ్రీ రామానుజ సహస్రాబ్ది తెలియజేసేందుకు రామానుజ దేవనాద జీయర్‌స్వామి ఈ నెల 4న మానుకోటకు విచ్చేస్తున్నట్లు వికాస్ తరంగిణి బాధ్యులు ఓం నారాయణ తెలిపారు. మహబూబాబాద్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 14 వరకు జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో స్వామి పర్యటించనున్నారని చెప్పారు. ఈ మహోత్తరమైన కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయిని ఉమ, రూపిరెడ్డి శ్రీలత, జి.శ్రీనివాస్, కొండ్లె వెంకటేశ్వర్లు, బాపిరెడ్డి, చిట్టిబాబు, నర్సింహారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను స్నేహపూర్వకంగా కలిసిన చైర్‌పర్సన్

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ప్రీతీమీనాను బుధవారం మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమామురళీనాయక్ స్నేహపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ సూర్న పు సోమయ్య, వార్డు కౌన్సిలర్ చలమల్ల నారాయణ పాల్గొన్నారు.

పింఛన్ పాట్లు

నెలనెలా సక్రమంగా అందక అగచాట్లు
చెల్లింపులు లేక లబ్ధిదారుల ఎదురుచూపులు
పోస్టాఫీస్ చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, వికలాంగులు



పోస్టాఫీస్ ఎదుట క్యూ కట్టిన లబ్ధిదారులు

గూడూరు, జనవరి 3: ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇస్తున్న ఆసరా పింఛన్లు నెల నెలా సక్రమంగా అందకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పింఛన్‌కోసం నిత్యం పోస్టాఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. డిసెంబర్ నెల పింఛన్లు నేటికి అందకపోవడంతో కేవలం పింఛన్‌పైనే ఆధారపడి బతుకుతున్న లబ్ధిదారులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు.డిసెంబర్ నెలకు సంబంధించిన పింఛన్లు 27న పంపిణీ చేసినట్లు ఆన్‌లైన్‌లో సమాచారం అందినా డబ్బులు మాత్రం జమ కాలేదని ఎస్‌పీఎం నాగరాణి తెలిపారు. మండలంలో 6,667 మందికి పింఛన్లకు గానూ నెలకు రూ.77 లక్షలు అందాల్సి ఉంది. గతంలో ప్రతీ నెల 2న పింఛన్ డబ్బులు అందేవని, ఇప్పుడు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికలాంగుల పరిస్థితి మరీ ఇబ్బందిగా తయారైంది.

గతంలో కార్యదర్శుల ద్వారా ఇంటికే తీసుకువచ్చి పింఛన్ డబ్బులు ఇచ్చేవారని, ఆధార్‌తో అనుసందానం చేసి వేలిముద్రలతో పోస్టాఫీస్‌లో డబ్బులు ఇవ్వడంతో సమస్యలు వస్తున్నాయంటున్నారు. కొంత మంది వేలి ముద్రల సమస్య వస్తుండడంతో కార్యదర్శి వేలిముద్రలతో డబ్బులు ఇస్తున్నారని, ఇవన్నీ సమస్యగానే మారిందని వాపోతున్నారు.

ఇప్పటికే నాలుగు సార్లు వచ్చా
బానోత్ బుజ్జి, బందాలగడ్డ తండా



వృద్ధాప్య పింఛన్ కోసం ఇప్పటికే ప్రతీ రోజు నాలుగు సార్లు గూడూరు పోస్టాఫీస్‌కు రావడం జరిగింది. ఎప్పుడు వచ్చినా డబ్బులు రాలేదని అధికారులు చెప్తున్నారు. ఈ వయస్సులో తండా నుంచి రావడం కష్టంగా అవుతుంది. గతంలో మాదిరిగా ఇంటికి తీసుకవచ్చి పింఛన్ డబ్బులు ఇవ్వాలి.

ఆటోలో రావాల్సి వస్తోంది
మాలోత్ జక్కు, లైన్‌తండా



ప్రతీనెల రెండు, మూడు సార్లు గూడూరుకు పింఛన్ కోసం ఆటోలో డబ్బులు చెల్లించి రావాల్సి వస్తుంది. అరవై సంవత్సరాల వయస్సులో తిరగడం ఎంత కష్టమో అధికారులు గుర్తించాలి. తమ కుటుంబం కేవలం పింఛన్‌పైనే ఆధారపడుతుంది. గతంలో ఒక్కసారి రాగానే పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు పదే పదే తిరగాల్సి వస్తుంది. అధికారులు ఇప్పటికైనా నెలనెలా సక్రమంగా పింఛన్ అందించాలి.

31 నుంచి చింతలగట్టు మేడారం జాతర

గూడూరు రూరల్, జనవరి 3 : మండలంలోని మచ్చర్ల-దామరవంచ-జగన్నాయకులగూడెం అడవీ ప్రాంతంలో వట్టివాగు చింతలగట్టు సమ్మక్క-సారలమ్మ జాతర ఈనెల 31 నుంచి ప్రారంభమవుతుందని జాతర కమిటీ అధ్యక్షుడు పెనుక నాగయ్య, ప్రధాన కార్యదర్శి ననువ వీరస్వామి, ప్రధాన పూజారి దారం సిద్ధు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తొలేం సాగర్‌లు తెలిపారు. బుధవారం జాతర ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 31న జగన్నాయకుల గూడెం నుండి పగిడిద్ద రాజు, మచ్చర్ల నుంచి గోవిందరాజులు, మట్వాడ నుంచి సారలమ్మ, ఫిబ్రవరి 1న కుంకుడు గుట్ట నుంచి సమ్మక్క తల్లిని గద్దెలకు తీసుకరానున్నట్లు పేర్కొన్నారు. 2వ తేదీన వనదేవతలకు మొక్కులు చెల్లింపు ఉంటుందన్నారు. చెప్పారు. కమిటీ ఉపాధ్యక్షుడు సహదేవులు, కోశాధికారి లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

'144 సెక్షన్ ఎత్తివేయాలి'

గూడూరు, జనవరి 3 : ఏజెన్సీలో పోలీసులు విధించిన 144 సెక్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పడిగె నాగేశ్వర్‌రావు అన్నారు. గూడూరులో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించాలన్నారు. గూడూరులో 144 సెక్షన్ అమలులో ఉండే గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ ఏ విధంగా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. పోలీసులు మచ్చర్ల, మర్రిమిట్ట గ్రామాల్లో సభలు నిర్వహించే సమయంలో పీసా కమిటీ అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సారయ్య, బాలయ్య, కుమార్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, పజ్జయ్య పాల్గొన్నారు.

'ప్రజల హక్కుల కోసం కలిసి పోరాడాలి'

గూడూరు, జనవరి 3 : పోరాడి సాధించుకున్న తెలంగాణాలో ప్రజలు హక్కుల సాధనకు కలిసి పోరాడాలని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వెంకన్ననాయక్ అన్నారు. గూడూరులో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం ఒక్క సామాజిక వర్గానికే కేసీఆర్ ప్రభుత్వం న్యాయం చేస్తోందన్నారు. జనవరి 2 నుంచి 26 వరకు టీ మాస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వాంకుడోత్ భరత్‌నాయక్, కందిక సుమన్, వెంకన్న, పూల్యానాయక్, తేజ్యానాయక్, వీరదాసు, మల్లేష్, జన్నయ్య పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చాలని నిరసన

మహబూబాబాద్ టౌన్, జనవరి 3: జిల్లాకేంద్రంలోని బస్టాండ్ నుంచి రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రధాన రహదారిపై అక్కడక్కడ గుంతలు పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గుంతలమయమైన రోడ్డు వద్ద బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి చుక్కల నరేష్ బుధవారం వినూత్నంగా నిరసన తెలిపారు. గుంత వద్దనే కుర్చోని ఆందోళన నిర్వహించారు.

అధికారులను సన్మానించిన ఎంపీపీ

గూడూరు, జనవరి 3 : గూడూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ ఎంవీ. రాజు, సీఐ బి.రమేష్, ఎస్సైలు ఎస్కే. యాసిన్, టి. రామారావు, రేంజర్ బి. రాజయ్య, ఏవో అల్లె రాకేష్‌లను ఎంపీపీ వెంకన్న శాలువాలతో సన్మానించారు.

బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ వినతి

కేసముద్రం, జనవరి 3 : కేసముద్రం మండల కేంద్రం నుంచి గూడూరు మీదుగా నర్సంపేటకు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించాలని కోరుతూ బీజేపీ మండలాధ్యక్షుడు చిట్యాల వీరన్న ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో బుధవారం డిపో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలునాయక్, శశికర్, చుక్కల నరేష్, సంపత్, మాలిక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

'టీఆర్ఎస్‌ను విమర్శించే హక్కు టీడీపీకి లేదు'

కేసముద్రం, జనవరి 3 : రైతు సంక్షేమ పాలనను అందిస్తున్న టీఆర్ఎస్‌ను విమర్శించే హక్కు టీడీపీకి లేదని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. కేసముద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ హయాంలో రైతులు ఎరువులు, విత్తనాల కోసం బారులు తీరారని, టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ ఇబ్బందే లేదన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలను అందిస్తున్నామన్నారు. గతంలో రాత్రి పూట కరెంటుతో రైతులు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారని, టీఆర్ఎస్ పాలనలో 24 గంటల కరెంటుతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్‌కు వచ్చే ఆదరణతో ఓర్వలేక కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను మభ్యపెట్టేందుకు టీడీపీ నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డి చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

తారాచంద్‌కు ఏఎస్ఐగా పదోన్నతి



కురవి: కురవి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బానోత్ తారాచంద్‌కు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. 1987 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన తారాచంద్, హెడ్‌కానిస్టేబుల్‌గా కురవి పోలీస్‌స్టేషన్‌లో రెండున్న ఏళ్లుగా పనిచేస్తున్నారు. కురవిలో ఏఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతానికి కురవిలోనే తారాచంద్‌కు పోస్టింగ్ ఇచ్చారు.

రహదారుల అభివృద్ధికి రూ.18కోట్లు మంజూరు

కొత్తగూడ, జనవరి 3: ఉమ్మడి కొత్తగూడ మండలంలో మంత్రి చందూలాల్ ప్రత్యేక చొరవతో రూ.18కోట్ల నిధులతో బీటీ రోడ్లు మంజూరు చేసినట్టు టీఆర్ఎస్ పార్టీ గంగారం మండల అధ్యక్షుడు కొనకంచి నాగమల్లేశ్వరరావు తెలిపారు. మండలంలోని చెరువు ముందు తండా - దొరవారి వేంపల్లి రూ.3.80కోట్లు, కొత్తపల్లి - భీమునితండా రూ.2.70కోట్లు, తిమ్మాపూర్-ఆదిలక్ష్మిపురం రూ.2.65కోట్లు, భీముని తండా-వేలుబెల్లి రూ.96లక్షలు, లడాయిగడ్డ - దుర్గారం రూ.86లక్షలు, కిష్టాపురం- బక్కచింతలపాడు రూ.76లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు - వెంకమ్మ గుంపు రూ.60లక్షలు, జడ్పీ రోడ్డు - మాసంపల్లి రూ.53లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు-బొత్తవాని గూడెం రూ.63లక్షలు, మామిడిగూడెం-తాళ్ళగుంపు రూ.70లక్షలు, అందుగులగూడెం- మహదేవునిగూడెం రూ.99లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు-రంగప్పగూడెం రూ.కోటీ 10లక్షలు, జడ్పీ రోడ్డు-అందుగులగూడెం రూ.70లక్షలు మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20
AMEERPET 11.15,8.00,10.40
SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
CINEPRIDE 11.30,2.45,6.30,9.45
ASIAN - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణబస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH చింతల్ - 11.30,6.30
PVR 11.00,4.30,11.00
PVR బంజారాహిల్స్ 11.00,7.25
PVR 11.30,5.15,11.00
PVR 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,
AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
MIRAJ దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
T 11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES RELEASE

జిల్లాలో విధులు మరువలేనివి

» అధికారుల సహకారంతో అర్హులకు ఫలాలు

» వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ ప్రీతిమీనా



మహబూబాబాద్ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్-ఆంధ్రజ్యోతి, జనవరి 3 : మహబూబాబాద్ జిల్లా తొలి కలెక్టర్‌గా పనిచేయడం మరువలేనిదని బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. కలెక్టర్‌గా విధులు నిర్వహించి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంచాలకులుగా బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రీతిమీనాకు స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేశామని చెప్పారు. గిరిజన జిల్లాలో విద్య, వైద్యారంగాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె చెప్పారు.

గుడుంబాను అరికట్టడంలో అధికారుల పాత్ర మరువలేనిదన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు పనిచేసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రీతిమీనాను ఘనంగా సత్కరించారు. జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ చేసిన సేవలను పలువురు అధికారులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, డీఆర్వో రాంబాబు, డీఆర్‌డీవో వైవి. గణేష్, ఆర్డీవోలు భాస్కర్‌రావు, కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, టీఎన్జీవో, ఎన్జీవో, రెవెన్యూ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూత, కాతలేనిది వాస్తవమే

» మల్యాల కేవీకే సీనియర్ శాస్త్రవేత్త సరళ కుమారి » ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నర్సింహులపేట, జనవరి 3 : ఆర్‌కే హైబ్రిడ్ వారి కిన్నెర రకం మిరప తోటలు పూత, కాత లేని మాట వాస్తవమేనని మల్యాల కృషి విజ్ఞాన్ సీనియర్ శాస్త్రవేత్తలు సరళకుమారి, వి తిరుపతి రావు అన్నారు. బుధవారం ఆంధ్రజ్యోతి మెయిన్ ఎడిషన్‌లో పూతా, కాత లేని మిర్చి.. నకిలీ విత్తనాలతో నిండా మునిగిన రైతులు అనే కథనం ప్రచురితం కావడంతో మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్‌బాబుతో పాటు, మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు పెద్దనాగారంలో రైతు బొబ్బ అశోక్‌రెడ్డి సాగు చేసిన ఆర్‌కే హైబ్రిడ్ సీడ్స్ వారి కిన్నెర మిర్చి రకం తోటను సందర్శించి పరిశీలించారు. చేను ఏపుగా పెరిగినప్పటికీ సరైన సమయంలో పూత రాకపోవడం, వచ్చిన పూత రాలిపోతోందన్నారు. మండలంలో ఈ రకం విత్తనాలు ఎంత మంది రైతులు ఎన్ని ఎకరాల్లో సాగు చేశారో సమగ్రంగా విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.



పెద్దనాగారంలో కిన్నెర రకం మిరప తోటను పరిశీలిస్తున్న మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు